

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 131 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 11, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# విద్యా సామ్రాజ్యంలో.. వెలుగు జ్యోతులు!

## పూణే ప్రాంతం పుణ్యం చేసుకుంది

● పేదవాడి బ్రతుకు జీవనం విద్యేనంటూ చాటిచెప్పిన పూలే ● విద్యా హక్కులు సమానంగా అందించబడాలని దేశానికి దిశా నిర్దేశం చేశారు ● విద్య ఉంటేనే విలువ ఉంటుందని సమాజాన్ని మేల్కొల్పారు ● విద్యతో ఎన్ని అద్భుతాలు సృష్టించగలమని చేసి నిరూపించారు ● కుల వివక్షత నిర్మూలన మహిళా సాధికారత కోసం ఒంటరి పోరాటం చేశారు ● పూలే ఎదుర్కొన్న కుల వివక్షత అనుభవమే లక్ష్యసాధనగా పెట్టుకున్నాడు ● నాటి విద్యా ప్రమాణాలు దేశ రూపురేఖల్ని మార్చేశాయి ● నేటి విద్యా ప్రమాణాలు ఆస్తి పాస్తుల సంపాదనకు వాడబడుతున్నాయి ● దేశవ్యాప్తంగా స్వార్థం లేని విద్యా నిర్మాతలు పూలే దంపతులే ● డాక్టర్ బరిగెల శివ



హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

అణగారిన వర్గాల కోసం విద్యాహక్కులు సమానంగా అందించబడాలని పోరాడిన మహా జ్ఞానులలో మహాత్మ జ్యోతిరావు పూలే ప్రప్రదములని డాక్టర్ బరిగెల శివ అభివర్ణించారు.విద్యలో అసమానతలు ఉండకూడదని పూలే లాంటి మహనీయులు నాడే పోరాటం చేశారన్నారు.మానవజన్మ అనేది మహనీయుల్లాగా బ్రతకడం కోసం కాదని మనకున్న విద్యను అందరికీ పంచుతూ మన జీవితాన్ని సాఫల్యం చేసుకోవాలనే సూత్రాన్ని పూలే చేసి చూపించడమే కాకుండా దేశవ్యాప్తంగా వ్యాప్తి చెందుటకు గట్టిగా పట్టుపట్టారని తెలిపారు.1873లో బాల్య వివాహాలు నిర్మూలించబడాలని మొట్టమొదట పోరాటం చేసిన మహనీయుడు పూలే అంటూ పూలే పోరాటాలను నేటికీ జ్ఞాపకం చేసు కోవడంలో దేశ ప్రజలు ఎంతో గర్వపడు తున్నారని తెలిపారు.కుల వివక్షత నిర్మూలన మహిళా సాధికారత కోసం ఒంటరి పోరాటం చేసిన మహనీయులుగా గుర్తింపు సాధించి నందునే నేటికీ పూలే సృష్టించిన విధానాల్లో భాగమైన అసమానతలపై  పోరాటాలు నేటికి కొనసాగుతూనే ఉన్నాయన్నారు.మహిళలు విద్యలో రాణించ డానికి పూలే దంపతులే ప్రధాన కారణమని దేశ వ్యాప్తంగా 1848లో పూణే ప్రాంతంలో మహిళా(పాఠశాల)పేరుమీద విద్యాసంస్థ నిర్మించి భారతదేశానికి మహిళలకా విద్యా దిక్సూచిని అందించారని కొనియాడారు.స్వార్థం లేని మొదటి విద్యా నిర్మాతలుగా పూలే దంపతులే ఉంటారన్నది నేటికి మరచిపోలేని అనుభూతి అన్నారు.దేశంలో నెలకొల్పబడిన విద్యాసూక్తులకు విద్యా ప్రమాణాలకు లోతైన బీజాలు వేసిన మహనీయులుగా నేటికీ కొనియాడ పడుతున్నారని పూలే దంపతుల గొప్పతనాన్ని కొనియాడారు.మొదటి తరాన్ని ప్రభావితం చేసిన ప్రఖ్యాతగాంచిన విద్యా జ్ఞానులుగా వెలుగొందడం దశాబ్దాలు గడుస్తున్న పూలే దంపతులను ఇప్పటికి మరువ లేకుండా చేస్తుందని గుర్తు చేశారు.దేశవ్యాప్తంగా ప్రభంజనం సృష్టించి దేశ రూప రేఖల్ని దేశ పరిపాలనను ప్రభుత్వాలను ఆధీనంలో ఉంచుకొని నిర్మించబడిన భారత రాజ్యాంగం భారత రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సైతం మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచనలను అనుసరించి ప్రభావితులై భారతదేశం నిర్మాణాన్ని రచించగలిగారంటే అది కేవలం పూలే గొప్పతనమేనని కొనియాడారు.స్వార్థం లేని విద్య రాజకీయాలను ప్రభుత్వాలను ఏ విధంగా శాశించగలదో ఏ విధంగా ప్రభావితం చేయగలదో బ్రిటిష్ కాలంలో నాడే దేశానికి చాటిచెప్పిన మహనీయుడు పూలే అని అభివర్ణించారు.నేటికీ దళితులకు సమానంగా విద్యాహక్కులు కల్పించబడుతున్నాయంటే అది కేవలం పూలే దంపతుల పుణ్యమేనని గర్వంగా చెప్పగలమన్నారు.మహిళా రక్షణ చట్టాలను సతి సహగమనం వ్యతిరేక పోరాటాన్ని క్షేత్రస్థాయిలో

- మిగతా 2లో..

## ఓఎస్డి పదవికి "వన్నె" తెస్తాను

"పదవులు కాదు... పరిష్కారాలే గుర్తింపు నిస్తాయి"
వ్యక్తిగత గుర్తింపు కోసం కాదు విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం పని చేయాలి
కేయూ నూతన ఓఎస్డీ ఆచార్య వెంకటరామ్ రెడ్డి స్పష్టమైన సందేశం
కేయూ అభివృద్ధికి కట్టుబడి పని చేయాలి
సమస్యల పరిష్కార విషయంలో ప్రాధాన్యతనివ్వాలి
పదవుల కోసం ఎప్పుడూ వెంపర్లాడిన దాఖలాలు లేవు
ఏ పదవిని చేసిన దాంట్లో ప్రత్యేకతను కనపరిచాను
పదవుల్లో ఎన్నో క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొని నిలబడగలిగాను



2

## అంగన్‌వాడీ టీచర్‌ను చెట్టుకు కట్టి అవమానించిన ఘటన

- సంగారెడ్డిలో అమానుషం



6

## మంత్రులకు చంద్రబాబు సీరియస్ వార్నింగ్

2

ఇంకో సారి రిపీట్ కాకూడదంటూ హెచ్చరిక

## వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

ఏడుగురు విద్యార్థుల సస్పెన్షన్




2



## భాగ్యనగరంలో 'ప్రేమ' ముసుగులో మతం మార్పిడి దందా

అన్నదమ్ముల ఘాతుకం వెలుగులోకి

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో హిందూ యువతులను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న ఒక దారుణమైన వంచన ఉదంతం నగరంలో తీవ్ర కలకలం రేపుతోంది. ప్రేమ పేరుతో వల వేయడం, ఆపై మతం మార్చుకోవాలంటూ తీవ్రస్థాయిలో వేధింపులకు గురిచేస్తున్న ఇద్దరు అన్నదమ్ముల వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. జమీర్, అతని తమ్ముడు మిరాజ్ కలిసి ఒక పక్కా ప్రణాళికతో అమాయక యువతులను ట్రాప్ చేస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ అన్నదమ్ములు ఇద్దరూ ఇప్పటివరకు సుమారు ఐదుగురు హిందూ యువతులను ప్రేమ పేరుతో నమ్మించి, వారి జీవితాలతో ఆడుకున్నట్లు తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. నిందితుల్లో ఒకరైన జమీర్‌పై గతంలోనే పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదై ఉండటం గమనార్హం. ఒక మైనర్ బాలికను వేధించిన కేసులో జైలుకు వెళ్లి వచ్చినా

- మిగతా 2లో..

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# విద్యా సామ్రాజ్యంలో వెలుగు జ్యోతులు

మొదటి పేజీ తరువాయి



ప్రభావితం చేసిన మహిళలకు ఆత్మీయులుగా వెలుగొందరన్నారు.నాటి విద్య దేశాన్ని ప్రభావితం చేయగలిగితే నేటి విద్య కేవలం ప్రాంతాలను కూడా ప్రభావితం చేయలేకపోతుందని దేశవ్యాప్తంగా విద్యా విధానంలో ఎంతో వ్యత్యాసం,ఎన్నో రకాలైన మార్పులు ఏర్పడ్డాయని దానికి ప్రధానంగా విద్యా విధానంలో ఏర్పడుతున్న వ్యత్యాసాలేనని తెలియజేశారు.నేటి ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా పూలే విద్యా విధానాలకు వ్యతిరేకమైన విద్యా విధానాలతో కూడిన పరిపాలనను అందిస్తున్నారని దాన్ని తీవ్రంగా తప్పుపట్టారు.అవసరాల కోసం విద్యా ప్రమాణాలను మార్చుకునే దిగజారుడు స్థితికి ప్రభుత్వాలు చేరిపోయాయని దానివల్ల పేదవానికి విద్య అందించబడకూడదనే ప్రధాన సూక్తి వెలుగులోకి వస్తుందని అది పూర్తిగా పూలే విద్యా నినాదానికి విరుద్ధమని ఒక్కానించి చెప్పారు.దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు ప్రభుత్వాధికారులు అన్ని విద్యాసంస్థలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఎంతో గర్వంగా జరుపుకుంటారని తెలియజేస్తూ పూలే ఆశయాలను పూలే విద్యా నినాదాలు మాత్రం అనగదొక్కుతున్నారని, అణిచివేస్తున్నారని తీవ్రంగా మందలించారు.విలువలతో కూడిన విద్యను ప్రకటించడంలో బోధించడంలో,అందించడంలో, నెలకొల్పడంలో విద్యాసంస్థలు ఎప్పుడో వెనుకబడిపోయాయని నాటి తరానికి నేటి తరానికి మధ్యతరంగా పైస వ్యాపారం తెరపైకి వచ్చిందని దానివల్ల మాత్రమే విద్యాసంస్థలు రాజకీయ నేతలను గుప్పిట్లో పెట్టుకుని ప్రభుత్వాలకు అనుగుణంగా పనిచేస్తూ విద్యా వ్యాపారాలు చేస్తున్నారని దానిని ప్రభుత్వాల సైతం తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు శాశ్వతమైన విద్యా ప్రమాణాలకు పునాదులు వేస్తే నేటి ప్రభుత్వాలు వాటి మూలాలను ఒక్కొక్కటిగా దిగజారుస్తున్నారని అలాంటి విధివిధానాలను అమలుపరుస్తున్న ప్రభుత్వాలు గానీ ప్రభుత్వరంగ సంస్థలు గాని రాజకీయ నాయకులు గాని విద్యావేత్తలు గాని అధికారులు గానీ జ్యోతిరావు పూలే దంపతుల పేరు ఉచ్చరించడానికి అర్హులు కాదని స్పష్టం చేశారు.పూలే ఆశయాలతో ఎదిగిన మహానుభావులందరూ పూలే దంపతులను తనివితీరా తపిస్తూ వాళ్ల రుణం తీర్చుకునే గొప్ప అనుభవాన్ని అనుభూతిని దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో ప్రకటించడానికి వెనుకాడడం లేదని అదంతా కేవలం విద్యా హక్కుల కోసం త్యాగం చేసుకున్న పూలే దంపతుల గొప్పతనమేనని అట్టి ప్రత్యేకతను ఎన్నటికీ మర్చిపోకుండా ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై విద్యాసంస్థలపై ఎంతో ఉందని గుర్తు చేశారు.మహాత్మ జ్యోతిరావు పూలే రైతు సంక్షేమం కొరకు నెలకొల్పిన ప్రణాళికలు దశాబ్దాల కాలం పాటు వెలుగొందాయని వాటి ప్రభావం క్రమక్రమంగా తగ్గిస్తూ నేటి ప్రభుత్వాలు రైతాంగాన్ని మానసిక వేధింపులకు గురి చేస్తుంటే పూలే ఆశయాలు కనుమరుగైపోతుండడం తట్టుకోలేకపోతున్నామన్నారు. దేశంలో విద్యా హక్కులకు రక్షణ కల్పించిన మహానేతగా మహాత్మ జ్యోతిరావు పూలే ఆనాడే న భూతో నా భవిష్యత్ అనే రీతిలో విద్యను అందించడం ,విద్యను ప్రభావితం చేయడం,విద్య అనగారిన వర్గాలకు చేర వేయబడడం కోసం చేసిన త్యాగాన్ని ప్రతి ఒక్కరం బాధ్యతగా తీసుకొని అట్టి స్ఫూర్తి నేటి సమాజంలో బలపరచబడానికి తీవ్రమైన కృషి చేయాలని గుర్తు చేశారు.

# ఓఎస్డి పదవికి “వన్నె” తెస్తాను

“పదవులు కాదు... పరిష్కారాలే గుర్తింపు నిస్తాయి.”
వ్యక్తిగత గుర్తింపు కోసం కాదు విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం పని చేయాలి.
కేయూ నూతన ఓఎస్డీ ఆచార్య వెంకట్రామ్ రెడ్డి స్పష్టమైన సందేశం
కేయూ అభివృద్ధికి కట్టుబడి పని చేయాలి.
సమస్యల పరిష్కార విషయంలో ప్రాధాన్యతనివ్వాలి.
పదవుల కోసం ఎప్పుడూ వెంపర్లాడిన దాఖలాలు లేవు.
ఏ పదవిని చేసిన దాంట్లో ప్రత్యేకతను కనపరిచాను.
పదవుల్లో ఎన్నో క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొని నిలబడగలిగాను .

**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**

నిజాయితీగా పనిచేయడం అంటే ఎంతో క్లిష్టమైన పరిస్థితిలను ఎదుర్కొని నిలబడగలగాలని కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ప్రతాప్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి(ఓఎస్డి) ఆచార్య బి. వెంకట్రామ్ రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం తన సంపూర్ణ అనుభవాన్ని అంకితం చేస్తానని కేయూ ఓఎస్డి దృఢంగా ప్రకటించారు. పదవులు తన లక్ష్యం కాదని, సమస్యల పరిష్కారమే తన అసలు గుర్తింపని ఆయన స్పష్టం చేశారు. “పదవుల కోసం ఎప్పుడూ వెంపర్లాడలేదు... కానీ ప్రతి అధికార పదవిలో బాధ్యతను ఒక అవకాశంగా తీసుకుని ప్రత్యేకతను నిరూపించుకున్నాను” అని ఆయన స్పష్టంగా చెప్పారు. గత 30 సంవత్సరాల విశ్వవిద్యాలయంతో సత్సంబంధాలు ఉన్నాయని అందులో భాగంగానే పరిపాలన అనుభవం తనకు క్లిష్ట పరిస్థితుల్లోనూ నిలబడే ధైర్యాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలో విద్యా, వసతుల, సాంకేతిక, పరిశోధన రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. పరిపాలనా విధానాలపై లోతైన అవగాహనతో, ఈసీ నిర్ణయాలతో పాటు వ్యవస్థలపై సమగ్ర అధ్యయనం చేసి, సమస్యల పరిష్కారంలో వేగం,పారదర్శకతను తీసుకువస్తానని హామీ ఇచ్చారు. “పదవులు వస్తాయి... పోతాయి... కానీ సమస్యలను పరిష్కరించిన అధికారి మాత్రమే చరిత్రలో నిలుస్తాడు” అంటూ ఆయన తన పనితీరుకు స్పష్టమైన దిశా నిర్దేశాన్ని ఇచ్చారు. తనపై విశ్వాసంతో బాధ్యతలు అప్పగించిన ఉపకులపతి ఆచార్య కే ప్రతాప్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆ నమ్మకాన్ని రెట్టింపు ఫలితాలతో నిరూపిస్తానని పేర్కొన్నారు. ఓఎస్డీ బాధ్యతలను “కత్తి మీద సాము”గా భావించినప్పటికీ, ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పరిపాలన అందిస్తానని స్పష్టం చేశారు.తనకు పదవులే కావాలనుకుంటే విదేశాల్లో ఉన్నత అవకాశాలు లభించినప్పటికీ దేశం మీద ఉన్న మమకారంతో వాటిని స్వీకరించలేదని దానితోపాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతమైన అవకాశాలు భవించాయనితెలంగాణ ఉన్నత విద్యా మండలికి విధులు నిర్వహించడానికి అంగీకరించానని తెలుపుతూ మరో ఉన్నత ప్రధాన శాఖలో అవకాశం లభించినప్పటికిని విశ్వవిద్యాలయాన్ని వదిలి వెళ్లలేక, పేద మారుమూల ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయంలోనే సేవ చేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. “ఇక్కడే నేర్చుకున్నాను... ఇక్కడే ఎదిగాను... ఇప్పుడు ఈ నేలకి తిరిగి ఇవ్వడం నా బాధ్యత” అని భావోద్వేగంగా చెప్పారు. విశ్వవిద్యాలయంలో ఉన్న ప్రతి సమస్యను వెంటనే గుర్తించి, ఉపకులపతి,రిజిస్ట్రార్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన సమస్యల పరిష్కారం చూపడమే తన విధానమని చెప్పారు. ఈ ప్రయాణంలో అధికారులు, విద్యార్థులు, జర్నలిస్టులు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. “నిజాయితీగా పనిచేసే అధికారిని ఎలాంటి విమర్శలు కదలించలేవు... ఆత్మగౌరవమే బలంగాపనిచేయడానికి ఉపయోగపడుతుందని” అంటూ ఆయన తన ధృఢ నిశ్చయాన్ని వ్యక్తపరిచారు. స్పెషల్ ఫోకస్ లో కేయూ నూతన ఓ ఎస్డి ఆచార్య వెంకట్రామ్ రెడ్డితో జై భీమ్ ప్రతినిధి శ్రీకాంత్ హన్మకొండ 9849309291.

# వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

ఏడుగురు విద్యార్థుల సస్పెన్షన్

**వరంగల్, జై భీమ్ న్యూస్**

జూనియర్ విద్యార్థులను వేధించినట్లు రుజువు కావడంతో వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కాలేజీ (కేఎంసీ)లో ఏడుగురు థర్డ్ ఇయర్ ఎంబీబీఎస్ విద్యార్థులపై యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంది. వారిని ఆరు నెలల పాటు క్లాసుల నుంచి సస్పెండ్ చేయడంతో పాటు, కోర్సు పూర్తయ్యేంత వరకు హాస్టల్ నుంచి శాశ్వతంగా బహిష్కరించింది. ఈ మేరకు కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే.. కొందరు సెకండ్ ఇయర్ విద్యార్థులు తమ సీనియర్ల గురించి వాట్సాప్ గ్రూప్‌లో కొన్ని కామెంట్లు చేశారు. ఇది తెలుసుకున్న సీనియర్లు ఆగ్రహంతో జూనియర్లను హాస్టల్ టెర్రస్‌పైకి పిలిపించారు. వారిని మోకాళ్లపై నిలబెట్టి క్షమాపణ చెప్పించారు. ఈ ఘటనను కొందరు జూనియర్లు తమ ఫోన్లలో రహస్యంగా వీడియో తీశారు. అనంతరం, నేరుగా వీడియో ఆధారాలతో నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) ఆన్‌లైన్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎన్ఎంసీ, విచారణ జరపాలని రాష్ట్ర వైద్య విద్య డైరెక్టరేట్ (డీఎంఈ)ను ఆదేశించింది. డీఎంఈ ఆదేశాలతో కేఎంసీ ప్రిన్సిపాల్, యాంటీ ర్యాగింగ్ కమిటీతో విచారణ చేపట్టారు. రెండు రోజుల పాటు విచారణ జరిపిన కమిటీ, ర్యాగింగ్ జరిగినట్లు నిర్ధారించి నివేదిక ఇచ్చింది. ఈ నివేదిక ఆధారంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య ఏడుగురు విద్యార్థులపై సస్పెన్షన్ వేటు వేశారు.

# భాగ్యనగరంలో ‘ప్రేమ’ ముసుగులో మతం మార్పిడి దందా

మొదటి పేజీ తరువాయి

అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని పోలీసులు గుర్తించారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత జమీర్ తన తమ్ముడు మిరాజ్‌తో కలిసి ఈ అరాచకాలను మరింత ముమ్మరం చేశాడు. తాజాగా మరో యువతిని తన ప్రేమ వలలో వేసుకున్న జమీర్, ఆమెను లొంగదీసుకున్న తర్వాత అసలు స్వరూపాన్ని బయటపెట్టాడు. సదరు యువతిపై అఘాయిత్యానికి పాల్పడటమే కాకుండా, ఆమెను తమ మతంలోకి మారాలని బలవంతం చేస్తూ తీవ్రమైన ఒత్తిడికి గురిచేశాడు. ఒకవేళ ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే ప్రాణాలు తీస్తామంటూ అన్నదమ్ములిద్దరూ కలిసి బాధితురాలిని బ్లాక్ మెయిలింగ్ చేసినట్లు సమాచారం. బాధితురాలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడంతో ఈ అన్నదమ్ముల గుట్టు రట్టయింది. రంగంలోకి దిగిన పంజాగుట్ట పోలీసులు నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ అన్నదమ్ములు కేవలం ఇద్దరే ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారా లేక వీరి వెనుక ఏదైనా పెద్ద ముఠా ఉందా అనే కోణంలో పోలీసులు లోతుగా ఆరా తీస్తున్నారు. బాధితుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉండటంతో, నిందితుల నుంచి ప్రాణహాని ఉన్న యువతులకు రక్షణ కల్పించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. నగర నడిబొడ్డున మతం మార్పిడి లక్ష్యంగా జరుగుతున్న ఇటువంటి దాడులు స్థానిక ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి.

# మృతుల ఐడీలతో కోట్ల దోపిడి - పోలీసు ఉద్యోగి అరాచకం

**కరీంనగర్, ఏప్రిల్ 10, 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రజల భద్రతను కాపాడాల్సిన పోలీసు శాఖలోనే భారీ ఆర్థిక అక్రమం వెలుగులోకి రావడం సంచలనంగా మారింది. కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరిధిలో సుమారు రూ.1.40 కోట్ల మేర నిధులను అక్రమంగా మళ్లించిన ఘోర కుంభకోణం బయటపడింది. ఈ ఘటనతో పోలీసు శాఖ అంతర్గత పర్యవేక్షణ వ్యవస్థలపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే, పోలీసు శాఖ పే-సెక్షన్‌లో గతంలో పనిచేసిన ఓ ఉద్యోగి ఈ దందాకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. ఇప్పటికే మరణించిన ముగ్గురు కానిస్టేబుళ్ల ఉద్యోగుల ఐడీలను అక్రమంగా వినియోగించి, ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఐఎఫ్ఎంఐఎస్) పోర్టల్‌లో వారి స్థానంలో ఇతరుల పేర్లను చేర్చినట్లు తెలిసింది. ఈ మార్పులను ఆధారంగా చేసుకుని, ఆ పేర్లతో ప్రైవేట్ బ్యాంకుల్లో నకిలీ ఖాతాలు తెరిచి, వాటికి తన వ్యక్తిగత మొబైల్ నంబర్లను అనుసంధానం చేశాడు. ఈ విధంగా 2022 నుండి 2026 వరకు ప్రభుత్వం విడుదల చేసిన జీతాల మొత్తాలను తన నియంత్రణలోని ఖాతాలకు మళ్లిస్తూ కోట్ల రూపాయలు కాజేశాడు. ఈ కుంభకోణం బయటపడటంతో కీలక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరణించిన ఉద్యోగులకు ప్రభుత్వం అందించాల్సిన అన్ని సేవా ప్రయోజనాలు పూర్తయిన తరువాత కూడా, అదే ఐడీలపై జీతాలు ఎలా కొనసాగాయి? ఎవరి పర్యవేక్షణలో ఈ చెల్లింపులు జరిగాయి? అనే అంశాలు చర్చనీయాంశంగా మారాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఐఎఫ్ఎంఐఎస్ వంటి భద్రత కలిగిన వ్యవస్థలో ఉద్యోగుల వివరాలను మార్చాలంటే పే-సెక్షన్ ఉన్నతాధికారులు, ఖజానా శాఖ సిబ్బంది సహకారం తప్పనిసరి. దీంతో ఈ వ్యవహారంలో మరికొందరి ప్రమేయం కూడా ఉండే అవకాశాలు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు సంబంధిత పోలీసు ఉద్యోగిపై ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. ప్రస్తుతం సీఐ రాంచందర్ రావు ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కుంభకోణం వెనుక పెద్ద స్థాయి నెట్‌వర్క్ ఉందా? మరెవరైనా అధికారులు లేదా సిబ్బంది ఇందులో భాగస్వాములా? అనే కోణాల్లో పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నారు. దర్యాప్తు కొనసాగుతున్న కొద్దీ మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. పోలీసు శాఖలో చోటుచేసుకున్న ఈ ఘటన ప్రజల్లో నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా ఉండటంతో, ప్రభుత్వం దీనిపై ఎంత వేగంగా, ఎంత కఠినంగా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

# విధుల్లో అలక్ష్యం - ఆత్మకూర్ ఎస్సై సతీష్ సస్పెండ్

## క్రమశిక్షణ ఉల్లంఘనపై సీపీ కఠిన చర్యలు

**వరంగల్, 10 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన సబ్‌ఇన్‌స్పెక్టర్ సతీష్‌పై పోలీస్ కమిషనర్ కఠిన చర్యలు తీసుకున్నారు. బాధ్యతాయుతమైన విధులను సక్రమంగా నిర్వర్తించకపోవడంతో పాటు, విధి నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించడంతో ఆయనను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అధికారుల ప్రాథమిక విచారణలో కేసుల దర్యాప్తులో ఆలస్యం, ప్రజల ఫిర్యాదులపై నిర్లక్ష్య ధోరణి, సేవలలో లోపాలు ఉన్నట్లు వెల్లడైంది. ఈ అంశాలను తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విభాగీయ విచారణకు కూడా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. విధుల్లో అలక్ష్యం, క్రమశిక్షణ ఉల్లంఘనకు ఎలాంటి సహనం ఉండదని, పోలీస్ శాఖ ప్రతిష్టను కాపాడేందుకు కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

# నిజాయితీ పరిపాలనతో ప్రజల మన్ననలు పొందుతున్న తహసీల్దార్ కిరణ్ కుమార్‌కు ఘన సన్మానం



**హసన్‌పర్తి, 10 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండల తహసీల్దార్ కిరణ్ కుమార్ జన్మదినం సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఆనందోత్సాహాల మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్), మాల మహానాడు, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, సామాజిక కార్యకర్తలు తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు, దళితరత్న అంకేశ్వరపు రామచందర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సందెల చిన్న తదితరులు తహసీల్దార్ కిరణ్ కుమార్‌ను సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కిరణ్ కుమార్ నిజాయితీ, అంకితభావం, ప్రజల పట్ల సేవా తత్పరతతో విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరితో సౌమ్యంగా, గౌరవంగా వ్యవహరించడం ఆయన ప్రత్యేకతగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తూ అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో సేవలు అందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా, క్రమశిక్షణతో పాటు మానవీయ దృక్పథంతో పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న అధికారిగా ఆయన నిలిచారని అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాగే ప్రజాసేవలో ముందుండాలని, మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయ్యల సాంబరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు ఎలుకరాజు సదానందం, అనిల్ కాందారి, రాధాకృష్ణ, సాంబమూర్తి, రాజు, ఆర్ఐలు ఫాజీల్, రాజేంద్రప్రసాద్, కుమార్, జీపీఓలు ఘనపురం మహేందర్, హన్మంతు, రమాదేవి తదితరులు పాల్గొని తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రులకు చంద్రబాబు సీరియస్ వార్నింగ్

ఇంకో సారి రిపీట్ కాకూడదంటూ హెచ్చరిక

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలతో ముగిసింది. సుమారు మూడు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలతో పాటు, కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాలు చేశారు. అయితే, అజెండా అంశాలపై చర్చ ముగిసిన తర్వాత మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమైన ముఖ్యమంత్రి, ప్రభుత్వ సమాచారం లీక్ అవుతున్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేబినెట్ అజెండా, ఇతర రహస్య వివరాలు సమావేశానికి ముందే బయటకు రావడంపై మంత్రులను నిలదీశారు. గతంలో ఇలాంటి లీకుల కారణంగానే ఎన్టీఆర్ తన కేబినెట్‌ను రద్దు చేయాల్సి వచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతమైతే సంబంధిత మంత్రులనే బాధ్యులను చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటానని స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు.

# సెల్ టవర్ బ్యాటరీల చోరీలకు పాల్పడతున్న అంతర్ రాష్ట్ర ముఠా అరెస్టు





**తేదీ:10-06-26 (వరంగల్ జై భీమ్ న్యూస్)**

శివారు ప్రాంతాల్లోని సెల్ టవర్ల సంబంధించిన బ్యాటరీలను చోరీలకు పాల్పడుతున్న ముఠాలోని ఐదుగురిని హసన్‌పర్తి పోలీసులు అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. పట్టుబడిన నిందితుల నుండి పోలీసులు సుమారు 1లక్ష 98వేల రూపాయల విలువ గల 144 సెల్ టవర్ బ్యాటరీలు, 2లక్షల 60వేల రూపాయల నగదు, రెండు ట్రాలీలు , రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితులందరు నల్గొండ జిల్లాకు చెందిన కొంపల్లి గణేష్ (27), బొంగరాల సుధాకర్ (30), తన్నీరు శివాజీ (26), బీమనబోయిన నరసింహ (31), గడగోజు సురేష్ (25)లు గుర్తించడం జరిగింది. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ పోలీసులకు పట్టుబడిన నిందితుల్లో ప్రధాన నిందితుడైన గణేష్ (డ్రైవర్) మిగితా మిగితా ఇద్దరు నిందితులైన సుధాకర్,శివాజీలకు జనరేటర్ మరమ్మత్తులు, సెల్ టవర్ పనులకు పరిజ్ఞానం కలిగి వుండటంతో ముఠాగా ఏర్పడి, సులభంగా డబ్బు సంపాదించాలనే అలోచనతో సెల్ టవర్లపై పరిజ్ఞానం కలిగి వుండటంతో సెల్ టవర్లకు వినియోగించే బ్యాటరీల్లోని కొన్నింటి తప్పించడం ద్వారా సెల్ టవర్ పనతీరులో ఎలాంటి సమస్యలు రావని గుర్తించిన నిందితులు సెల్ టవర్ బ్యాటరీలను చోరీలు చేసేందుకుగా సిద్దపడి ఈ ముగ్గురు నిందితులు సెల్ టవర్‌లోని బ్యాటరీలను చోరీ చేసి మహరాష్ట్రలోని గచ్చిరోలి ప్రాంతంలో విక్రయించి వచ్చిన డబ్బుతో ముగ్గురు నిందితులు జల్సాలు చేసేవారు. ఇదే సమయంలో రాత్రి సమయాల్లో చెరువుల్లో చేపలను చోరీలకు పాల్పడే మిగితా ముఠా సభ్యులు సైతం కలవడంతో, ఈ ముఠా సభ్యులు చేపలు చోరీలకు పాల్పడే సమయంలోనే బ్యాటరీలు చోరీ చేసేందుకు అనుకూలంగా వున్న సెల్ టవర్లను గుర్తించిన సెల్ టవర్లలోని బ్యాటరీలను చోరీలకు పాల్పడేవారు. అలాగే చెరువుల్లో చోరీ చేసిన చేపలను నల్గొండ లో తక్కువ ధర విక్రయించేవారు. ఈ తరహాలో నిందితులు వరంగల్ కమిషనరేట్, యాదాద్రి,నల్గొండ,సూర్యపేట జిల్లాల్లో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 13 సెల్ టవర్ బ్యాటరీ చోరీలకు పాల్పడ్డారు. గత నెల మార్చ్ 3వ తారీకున హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని అనంతసాగర్ ప్రాంతంలోని సెల్ టవర్ నుండి 48 బ్యాటరీలకు చోరీకు గురికావడంతో ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు హసన్‌పర్తి పోలీసులు సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత అధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాపు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని ముఠా సభ్యులను గుర్తించిన పోలీసులు నిందితుల కదలికలపై నిఘా పెట్టారు. పక్కా సమచారంతో ఈ రోజు తెల్లవారుజామున నిందితులు చోరీ సొత్తును అమ్మేందుకు హసన్‌పర్తి మండలం, దేవన్నపేట గ్రామ శివారు ప్రాంతంలోని అవుటర్ రింగ్ రోడ్డు టోల్ గేట్ వద్ద వేచి వున్న ముఠాలోని ఐదుగురు సభ్యులను హసన్ పర్తి పోలీసులు అరెస్టు చేసారు. నిందితులు ఇచ్చిన సమచారంతో పోలీసులు చోరీ సోత్తు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, హసన్‌పర్తి ఇన్స్‌స్పెక్టర్ చేరాలు,యస్ ఐ లు దేవేందర్, సుజిత్ రెడ్డి, కానిస్టేబుళ్ళు క్రాంతి కుమార్,బావు సింగ్,వెంకట స్వామి, భరత్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ఆడ పిల్లలను జన్మనిస్తుందనే సాకుతో భార్య ఇద్దరు పిల్లలను హత్య





**(వరంగల్ జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర వ్యాప్తంగా సంచలంగా మారిన భార్య ఇద్దరు బాలికల హత్యకు సంబంధించి కేసులో హత్య గురైన మృతురాలి భర్తతో పాటు ఈ హత్యలకు పరోక్షంగా కారణంగా నిలిచిన మరో తొమ్మిది మందిని పోలీసులు అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో ప్రధాన నిందితుడు వరంగల్ జిల్లా, పున్నెలు గ్రామానికి చెందిన యం.డి అజారుద్దీన్ (29)తో పాటు, నిందితుడి కుటుంబ సభ్యులు పున్నెలు గ్రామానికి చెందిన యం.డి చాంద్‌పాషా (49),యం.డి సలీహా (45), యం.షరోద్దీన్ (25)లతో పాటు బసిక స్రవంతి(32),కడిపికొండ, బాల్నె పార్దు (47) నెక్కొండ, బొమ్మెర మనోహర్(39), గీసుగొండ, లింగాల నరేష్(37), కొండపర్తి, సాట్లరాజు (32),పున్నెలు, వాకుదోట్ భద్రు (60),ఎనుగల్లు చెందిన వారిని పోలీసులు అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు డా. బాల్నె పూర్ణిమ, డా. ఎస్.రవళీ ప్రస్తుతం పరారీలో వున్నారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ మీడియాకు వివరాలను వెల్లడిస్తూ ఐనవోలు మండలం పున్నెలు గ్రామానికి చెందిన ప్రధాన నిందితుడు అజారుద్దీన్ ఇదే గ్రామానికి చెందిన మృతురాలు ఫరహాత్‌ను 2016 సంవత్సరంలో ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి హుమేరా (09), ఆయేషా (06) జన్మనిచ్చారు. కాని నిందితుడి కుటుంబ సభ్యులకు కుమారుడు పుట్టాలని కోరిక వుండేది. 2021, 2022 సంవత్సరాల్లో ఫరహాత్ గర్భం దాల్చడంతో తిరిగి అడ పిల్లకు జన్మనిస్తుందనే అపనమ్మకంతో ప్రధాన నిందితుడితో పాటు అతని కుటుంబ సభ్యులు పున్నెలు గ్రామానికి చెందిన మందుల షాపు నిర్వహిస్తున్న సట్ల రాజు,తో పాటు మిగితా నిందితులు ఆర్.యం.పి నరేష్, ల్యాబ్ టెక్నిషియన్ మనోహర్, కాజీపేటలోని సురక్షా హస్పటల్ డాక్టర్ రవళి, నర్సు స్రవంతి, నెక్కొండకు చెందిన ఉపేందర్ హస్పటల్ డాక్టర్ పూర్ణిమల సహకారంతో నిందితుడు మృతిరాలికి లింగా నిర్ధారణ చేయించి పుట్టబోయేది ఆడ పిల్లయని నిర్ధారించుకోని మృతురాలికి ఇష్టం లేకున్నా రెండు దఫాలు నిందితుడు ఫరహాత్‌రాలికి ఆబార్షన్ చేయించడం జరిగింది. ఇదే సమయంలో నిందితుడి దూరపు బంధువైన మైనర్ బాలికపై ప్రేమ పెంచుకున్న నిందితుడు పెళ్ళి చేసుకుంటాను అని మైనర్ బాలికకు నిందితుడు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడంతో నీకు ఇంతకు ముందే పెళ్ళి అయి ఇద్దరు పిల్లలు వున్నారు. నేను నిన్న పెళ్ళి చేసుకోనని మైనర్ బాలిక నిరాకరించడంతో, తనకు భార్య పిల్లలు వుండటం కారణంగానే మైనర్ బాలిక పెళ్ళి అంగీకరించడం లేదని భార్య పిల్లలపై కక్ష్య పెంచుకున్నాడు నిందితుడు. ఇదే సంవత్సరం మార్చ్ నెలలో మృతురాలు ఫరహాత్ గర్భం దాల్చడంతో తమకు తిరిగి ఆడపిల్ల జన్మనిస్తుందనే భయంతో నిందితుడుతో పాటు తల్లిదండ్రులు, తమ్ముడు అబార్షన్ చేయించుకో వాల్సిందిగా పలుమార్లు మృతురాలితో గోడవ పడేవాడు. అలాగే తను ప్రస్తుతం ప్రేమిస్తున్న బాలికను పెళ్ళి చేసుకోవాలంటే భార్య,పిల్లలు బ్రతికుండగా సాధ్యం కాదని, వారిని చంపడం ద్వారా ఇది సాధ్యమని నిర్ణయించుకున్నాడు నిందితుడు. ఇందుకోసం నిందితుడు తాను అనుకున్న ప్రణాళిక ప్రకారం ఈ నెల 1వ తారీఖు రాత్రి సుమారు 7.50 గంటలకు ఐసు క్రీం తినిపిస్తానని భార్య పిల్లలను తాను నిర్వహిస్తున్న స్విమ్మింగ్ పూల్ వద్దకు కారులో తీసుకరావడం జరిగింది. ప్రణాళిక ప్రకారం నిందితుడు ముందుగానే స్విమ్మింగ్ పూల్ వద్ద సిసి కెమెరాలు, కరెంటు నిలిపి వేయడంతో స్విమ్మింగ్ చేరుకున్న మృతులను నిందితుడు బలవంతంగా స్విమ్మింగ్‌లోకి నెట్టివేసి.స్విమ్మింగ్ పూల్‌లో పడిపోయిన భార్య పిల్లలను బలవంతంగా వారు చనిపోయేవరకు వారిని నీటిలో ముంచి దారుణంగా హత్య చేసాడు. ఈ ముగ్గురిని హత్య చేసిన అనంతరం నిందితుడు వీరు మరణించినట్లుగా నిర్ధారించుకోని తన భార్య పిల్లలు స్విమ్మింగ్ పూల్‌లో పడి మృతి చేందారని ప్రచారం చెశాడు. మృతిరాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు తమకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడు ఆజారుద్దీన్ తన భార్య పిల్లలను దారుణంగా హత్య చేసినట్లుగా నిర్ధారణకు వచ్చారు. పట్టుబడిన నిందితుల్లో స్రవంతి పై మూడు కేసులు, డా. పార్దు మీద నాలుగు కేసులు, ప్రస్తుతం పరారీ లో వున్న డా. పూర్ణిమ పై నాలుగు కేసులు ఉన్నట్లుగా పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ హత్యలకు పాల్పడిన నిందితుడి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో, నిన్న సాయంత్రం పోలీసులకు పట్టుపడటం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కేసును పరిష్కరించడంతో పాటు నిందితుడుని పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసీపీ వెంకటేష్ పర్వతగిరి సిఐ రాజగోపాల్, గీసుగొండ ఇన్స్ స్పెక్టర్ విశ్వేశ్వర్,మామూనూర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్, ఐనవోలు ఎస్., పర్వతగిరి, మామూనూర్ ఎస్.ఐ లు శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీకాంత్, కానిస్టేబుళ్లు హేమకుమార్, శ్రీనివాస్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# పరామర్శ ఆర్థికసాయం సేవే నా లక్ష్యం ప్రజాసేవే నా మార్గం

**రామకృష్ణ సేవ ట్రస్ట్ నాగరమేష్**

**మంగపేట ఏప్రిల్ 10: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలో వాగొడ్డుగూడెం గ్రామంలో ఇటీవల బైక్ యాక్సిడెంట్ అయి తీవ్రంగా దెబ్బలు తగిలిన బూర్గుల ప్రశాంత్ ను వారి ఇంట్టి వద్ద ఈ రోజు రామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడీష నాగరమేష్ గాయపడిన ప్రశాంత్ ను కలసి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని హాస్పటల్ ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది ములుగు జిల్లాలో ప్రజలకు సమస్య, బాధలు ఉన్నాయి అని తెలుస్తే వెంటనే రామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ స్వందించి వారికీ ఆర్థిక సహాయం చేసే గుణం. ప్రజా సేవకులు పేదల పెన్నిధి ఇలాంటి మంచి మనసున్న మహా గొప్ప నాయకులు నాగరమేష్ ఇలాంటి మంచి వారు ప్రజలలో ఉంటు ప్రజా సమస్యల గురించి ఉంటున్నటువంటి వారు ఇట్టి కార్యక్రమం లో బాడీష నవీన్ శ్యాంప్రసాద్ గోపి సంతోష్ సిద్దార్థ మునిగేల మహేష్ పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్ జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే నూతన ఉత్సావ కమిటీ ఆధ్వర్యంలో

**ఎంపీ కడియం కావ్య జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది**



**(వరంగల్ జై భీమ్ న్యూస్)**

యొక్క కార్యక్రమం ఉద్దేశించి ఉత్సా కమిటీ చైర్మన్ బండారి సురేందర్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా నిర్వహించాలని ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ప్రభుత్వం నూతనంగా ఎన్నికైన కమిటీ నుండి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ బాబు జగ్జీవన్ రావు గారి జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పులే జయంతి కార్యక్రమాలకి హాజరుకావాలని మహనీయులు వారి యొక్క చరిత్రని పూర్తిస్థాయిలో ప్రభుత్వ అధికారులకు గ్రామ గ్రామాన మండల కేంద్రాలలో జిల్లా వ్యాప్తంగాజయప్రదం అయ్యేవిధంగా మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో జరిగే జయంతి ఉత్సవాలకి హాజరుకావాలని ప్రత్యేకంగా కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సామాజిక సంఘాల జిల్లా నాయకత్వం మరియు ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ కన్నం సునీల్, మంద సంపత్ వైస్ చైర్మన్,(కేవీపీస్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి వైస్ చైర్మన్ మాదాసి సురేష్ డైరెక్టర్ గరిగే అనిల్, కెవిపిఎస్ జిల్లా నాయకులు రేణిగుంట్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కన్నీళ్లు కాంగ్రెస్ పార్టీకి శాపంగా మారుతోంది

**దారావత్ దేవా నాయక్‌తో గ్రామ ప్రజలు**



**ములుగు ఏప్రిల్ 10: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా నార్లాపూర్ తండ గ్రామస్తులు ఎంతో ఆవేదన కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి పేద ప్రజలకు శాపంగా మారాయనీ వారు చెప్పిన మాటలు విని దేవానాయక్ ను కంట్టతడి పెట్టించాయని తెలంగాణ ప్రజలు ప్రభుత్వ మార్పును కోరుకున్నారు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఎదోవెలుగ బొడిచిందని కాదు అంటూనే తమ ఆవేదనను వ్యక్తం చేశారు పేద ప్రజలకు భూములు ఇవ్వాల్సిన ప్రభుత్వం పేదల ఇల్లు భూములు లాక్కొని వారికి నిలువ నీడ లేకుండా గోస పంచుకుంటున్నారు పేదల కన్నీళ్లు శాపాలు తగిలి నాశనమై పోయే రోజు తప్పకుండా వస్తుందని గ్రామస్తులు శపించారు అధికారం ఉన్నదని పేదలను గోసపెట్టుకోవడం సరికాదని తెలిపారు ఈ సందర్భంగా దేవానాయక్ మాట్లాడుతూ ఈ దేశంలో ఎంతోమంది పాలన చేశారు జయలలిత లాంటి పాలకులు స్వంత మనిషి చేతిలో కుక్క చావు చచ్చారు వేల ఎకరాల భూములు బంగళాలు బంగారం వెండి ఆస్తులు అంతస్తులు అహంకారం అడుగంటి పోయింది పరుల పాలైన విషయం అందరికి తెలిసిందే అదే గతిని వీరు అనుభవిస్తారని దేవా నాయక్ జ్యోస్యం తెలిపారు పేద ప్రజలపై చూపిస్తున్న వివక్షకు గుణపాఠం తప్పకుండా చూపెడుతారని ఆయన తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు

**రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య**

**మంగపేట ఏప్రిల్ 10: జైభీమ్ న్యూస్**



ములుగు జిల్లా మంగపేట మండలం అక్కినపల్లి మల్లారం గ్రామంలో ఎఫ్ పి ఓ మొదటి సెంటర్ ను ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన దగ్గర నుండి ఈ దేశానికి వెన్నుముకగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నను రాజును చేయాలి బావిస్తు దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి సీతక్క సహకారం. ములుగు జిల్లాలో ఉన్నటువంటి రైతులకు బోనసు రెండు లక్షల రుణమాఫీ సాగు చేసే రైతన్నలు ఏ ఒక్క దళారులతో కాకుండా స్వయంగా ఆ యొక్క రైతన్న పేరుతో ధాన్యం అమ్మకం చేసుకోండి. రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం వ్యవసాయ రంగానికి ప్రభుత్వము ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుంది అని స్పష్టం చేశారు ఫార్మర్స్ ప్రొడ్యూసర్ సమస్త ఆధ్వర్యంలో జాతీయ మిర్చి టాస్క్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి ధాన్యం కొనుగోలు సెంటర్ ను ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర పంచాయతీ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్యను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. తహసీల్దార్ తోట రవీందర్ ఎంపీడీఓ భద్రు నాయక్ సబ్ ఇన్స్పెక్టర్ టి వి ఆర్ సూరి మైల జయరాం రెడ్డి చేరాలు కాంగ్రెస్ నాయకులు మహిళలు రైతులు పాలుగోన్నారు

# దివ్యాంగ చిన్నారులతో ఎంపీ కావ్య బర్త్డే..





### హనుమకొండలో హృద్యమైన వేడుకలు

**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

హనుమకొండలోని కనకదుర్గ కాలనీలో ఎంపీ క్యాంప్ కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తన జన్మదిన వేడుకలను మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన మానసిక దివ్యాంగ చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆప్యాయంగా పలకరించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య చిన్నారుల ఆరోగ్య పరిస్థితులు, చదువులు, వారి ఆసక్తులు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నారులకు స్వయంగా స్వీట్లు తినిపించి, వారితో సన్నిహితంగా మమేకమయ్యారు. చిన్నారులు తమ చేతులతో తయారు చేసిన కళాకృతులను ఎంపీకి బహుమతిగా అందజేయగా, వాటిని స్వీకరించిన ఎంపీ వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, మానసిక దివ్యాంగ చిన్నారులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి పిల్లలకు ప్రేమ, ఆదరణ, ప్రోత్సాహం అందించాలని ఎంపీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకులు పాల్గొని ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఏటూరునాగారంను ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దే లక్ష్యంతో

### సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు



**ఏటూరునాగారం ఏప్రిల్ 10: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో మేజర్ గ్రామ పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిదే లక్ష్యంతో సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ఈ రోజు 1,2వార్డులలో పారిశుధ్య పనులు డ్రైనేజీ వ్యవస్థతో పాటు ప్రభుత్వ లక్షమైన భూగర్భ జలాల పైపులపై ప్రత్యేక దృష్టి సారించారు ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మాణం పనితిరును పరిశీలించారు. వృధా నీరు రోడ్లపైకి రాకుండా నేరుగా ఇంకుడు గుంతలోకి వెళ్లేలా చూడాలని తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని ప్రజలకు అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలను వినియోగించుకోవాలని సూచించారు కల్వాట్లు సరిగా లేని చోట నీరు రోడ్లపైకి రాకుండా వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సిబ్బందిని వార్డు సభ్యులకు ఆదేశించారు ఈ పర్యటనలో కాకులమర్రి ప్రదీప్ రావు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, వార్డ్ మెంబర్ అంగాల వీరన్న, గంప కిరణ్, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, పెద్ద బోయిన బాలకృష్ణ, బట్టు గోపి, కొండాయి చిన్ని, కటుకూరి రాఖి, బాస శరత్, రాము, వలస మొండయ్య, మహేష్, పంచాయతీ సిబ్బంది మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ఓరుగల్లు సాహితీ వారసత్వ సంపద ఆచార్య కోవెల సుప్రసన్నచార్య: డా. చిర్ర రాజు



**హైదరాబాద్ / జై భీమ్ న్యూస్ :**

ఓరుగల్లు సాహితీ వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ఆచార్య కోవెల సుప్రసన్నచార్య అని కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ చిర్ర రాజు పేర్కొన్నారు. ఆచార్య కోవెల సుప్రసన్నచార్య నవతీ (90 సంవత్సరాలు) పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో డా. చిర్ర రాజు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాంప్రదాయాన్ని మరియు ఆధునిక సాహిత్యాన్ని సమన్వయం చేస్తూ సాహిత్య రంగంలో నూతన ఒరవడిని సృష్టించిన గొప్ప సాహిత్య విమర్శకులు ఆచార్య కోవెల సుప్రసన్నచార్య అని తెలిపారు. తెలుగు సాహిత్య ప్రపంచంలో దిగంబర కవిత్వానికి ప్రత్యామ్నాయంగా వచ్చిన చేతన వర్త కవులలో ఒకరుగా ఆయన విశిష్టమైన సాహిత్య సృజన చేశారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, విమర్శకులు డాక్టర్ కర్రె సదాశివ్, డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్, బ్రహ్మశ్రీ అనురామ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థులకు కెరీర్, నైపుణ్యాలపై అవగాహన

### విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల బృందం మెంటరింగ్ కార్యక్రమం

**వరంగల్ / జై భీమ్ న్యూస్ :**







తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల బోధనా సిబ్బంది, విద్యార్థులు వరంగల్‌లోని బాలుర, బాలికల మరియు స్టేషన్ ఘనాపూర్ పాలిటెక్నిక్ విద్యార్థులకు కెరీర్ అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, సాఫ్ట్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, ఉన్నత విద్య అవకాశాలపై అవగాహన కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కే. భిక్షాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెంటరింగ్ కార్యక్రమం కూడా నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. నూతన విద్యా పోకడలను విద్యార్థులకు అందించేందుకు కళాశాల కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. వాణిశ్రీ, టి. స్వప్న, ఎ. శ్రీజ, పి. రచన, ఎం. సురేందర్, ఎస్. సాహితి తదితరులు పాల్గొన్నారు.

## కడియం కావ్య జన్మదినోత్సవం - పలువురు నాయకుల శుభాకాంక్షలు



**హన్మకొండ, 10 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య 43వ పుట్టినరోజు సందర్భంగా హన్మకొండలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పూల బోకేలు అందజేసి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, డా. కావ్య పార్లమెంట్‌లో ప్రజల సమస్యలను బలంగా వినిపిస్తూ ప్రజా సేవలో ముందంజలో ఉన్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఆమె ఇంకా ఉన్నత పదవులు అధిరోహించి, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. అలాగే ఆమె చేపట్టే ప్రతి కార్యక్రమానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న అంకేశ్వరపు రామచంద్రరావు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ హన్మకొండ జిల్లా చైర్మన్, మాజీ జేఎంఎం గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సింగారపు రవి ప్రసాద్, ఎస్సీ ఎస్టీ హన్మకొండ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడు, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి, జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత బందెల సురేష్ తదితర దళిత బహుజన నాయకులు పాల్గొన్నారు.

## బాలవికాస ఆధ్వర్యంలో ముచ్చర్లలో జలదానం సేవలు ప్రారంభం



**హన్మకొండ, 10 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జలదానం కార్యక్రమం భాగంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని దాత మట్టెడ అరుణ తన భర్త క్రీస్తుశేషులు మట్టెడ రాజయ్య జ్ఞాపకార్థం ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలవికాస కోఆర్డినేటర్ బరిగేల రమ హాజరై మాట్లాడారు. ఎండలు తీవ్రంగా ఉన్న ఈ కాలంలో ప్రతి ఒక్కరికీ తాగునీరు ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. మనం ఇంట్లో సులభంగా నీరు తాగగలిగినా, రహదారులపై ప్రయాణించే బాటసారులు, కూలీలు తీవ్ర దాహంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అలాంటి వారికి చలివేంద్రాలు ఎంతో ఉపయుక్తమని అన్నారు. గ్రామాల్లో దాతలను ప్రోత్సహిస్తూ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పిస్తున్న బాలవికాస సంస్థను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చిన మట్టెడ అరుణను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, ఆమెను ఆదర్శంగా తీసుకుని గ్రామంలోని ప్రతి ఒక్కరూ దాతృత్వ భావనతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు కళ, సునంద, ధనలక్ష్మి, అనురాధ, సమ్మక్క, సౌందర్య, మహేశ్వరి, రూప తదితరులు, అలాగే గ్రామస్తులు పాల్గొన్నారు.

## "అరైవ్ అలైవ్" కార్యక్రమం విజయవంతం చేయాలి: పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**హన్మకొండ, 10 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 13 నుండి 18 వరకు నిర్వహించనున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్‌లో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రతి రోజు ప్రణాళికబద్ధంగా కార్యక్రమాలు అమలు చేసి ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచాలని అధికారులకు సూచించారు. ప్రమాదాలు తరచుగా జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా హసన్‌పర్తి ప్రాంతంలో అధిక ప్రమాదాల దృష్ట్యా ప్రత్యేక చర్యలు అవసరమని తెలిపారు. పోలీస్, రెవెన్యూ, రవాణా, ఆర్ డ బి శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వాహనదారుల్లో బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాటు పెంపొందించడమే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు, పెట్రోల్ బంక్‌ల వద్ద అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, అవసరమైన వారు కంటి అద్దాలు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. అలాగే చివరి రోజున ట్రాఫిక్ నియమాలు పాటించిన వారికి ప్రశంస పత్రాలు అందజేస్తామని తెలిపారు. పాఠశాల బస్సుల ఫిట్నెస్, డ్రైవర్ల అర్హతలు, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆర్టీఏ అధికారులకు సూచించారు. ప్రమాదాలు అధికంగా జరిగే రహదారులపై స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్, వీధి దీపాలు ఏర్పాటు చేసి భద్రతా ప్రమాణాలు మెరుగుపరచాలని ఆదేశించారు.

**జిల్లా కలెక్టర్ల సూచనలు..**

హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి గ్రామ, మునిసిపల్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యశారద మాట్లాడుతూ, బ్లాక్ స్పాట్స్‌పై ప్రత్యేక దృష్టి సారించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పాఠశాల బస్సుల ఫిట్నెస్ తనిఖీలు, డ్రైవర్ల ఆరోగ్య పరీక్షలు ఇప్పటికే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని, జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు, అదనపు కలెక్టర్లు, ఆర్ అండ్ బి, రవాణా, రెవెన్యూ, విద్యుత్, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెళ్లికి ఒప్పుకోలేదని బలవంతంగా హెచ్ఐవీ రక్తం ఎక్కించిన ఉన్మాది... యువతి ఆత్మహత్య

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

నగరంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పెళ్లికి నిరాకరించిందని ప్రియుడు హెచ్ఐవీ సోకిన రక్తాన్ని ఎక్కించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన యువతి ఆత్మహత్య చేసుకుంది. మేడ్చల్ జిల్లా పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దారుణ ఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే.. జనగామ జిల్లాకు చెందిన మనోహర్ (24), తన మరదలైన 20 ఏళ్ల యువతి చిన్నప్పటి నుంచి ప్రేమించుకుంటున్నారు. ఇరు కుటుంబాల అంగీకారంతో వీరి వివాహం కూడా నిశ్చయమైంది. అయితే, పెళ్లికి ముందు నిర్వహించిన వైద్య పరీక్షల్లో మనోహర్‌కు హెచ్ఐవీ పాజిటివ్ అని నిర్ధారణ అయింది. యువకుడి తల్లి దండ్రులు హెచ్ఐవీ పాజిటివ్ వ్యక్తులు కావడంతో, యువతి తండ్రి ముందు జాగ్రత్తగా యువకుడికి కూడా టెస్ట్ చేయించాడు. దాంతో అతడికి కూడా హెచ్ఐవీ సోకిన విషయం వెల్లడైంది. దీంతో యువతి కుటుంబం ఈ పెళ్లిని రద్దు చేసుకుంది. దీన్ని తట్టుకోలేని మనోహర్, తన ప్రియురాలిపై కక్ష పెంచుకున్నాడు. యువతికి కూడా హెచ్ఐవీ సోకితే, ఆమెను ఎవరూ పెళ్లి చేసుకోరని, అప్పుడు తనకే ఇచ్చి వివాహం చేస్తారని కిరాతకంగా ఆలోచించాడు. ఈ క్రమంలో గత నెల 11న, సిరంజిలో తన రక్తాన్ని నింపుకుని యువతి ఇంటికి వెళ్లాడు.

# ప్రపంచ రికార్డు సాధించిన చిన్నారి కొండా శ్రేయాన్ష్ మురళీ కృష్ణ పటేల్ చెస్ ప్రతిభకు నాయకుల అభినందనలు





### హైదరాబాద్‌లో ప్రముఖ నేతలను కలిసిన మంత్రి కొండా సురేఖ - బ్రిటిష్ పార్లమెంట్‌లో సత్కారం త్వరలో

**హైదరాబాద్ / జై భీమ్ న్యూస్ :**

హైదరాబాద్‌లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాజీ రాజ్యసభ సభ్యులు కే.వి.పీ రామచంద్రరావు, తెలంగాణ కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాయ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చెస్ పోటీల్లో ప్రపంచ రికార్డు సాధించిన తన మనువడు కొండా శ్రేయాన్ష్ మురళీ కృష్ణ పటేల్‌ను వారికి పరిచయం చేశారు. త్వరలో వరల్డ్ బుక్ ఆఫ్ లండన్ ద్వారా బ్రిటిష్ పార్లమెంట్‌లో సత్కారం పొందడంతో పాటు సర్టిఫికెట్ అందు కోనున్నట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు కొండా శ్రేయాన్ష్ మురళీ కృష్ణ పటేల్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి గౌరవం తీసుకురావాలని ఆశీర్వదించారు.



# వడ్డేపల్లి చెరువు అందీకరణకు చేతులు కలిపిన టిజిఎస్పిఎఫ్

### జిడబ్ల్యూఎంసి సిబ్బంది జల వనరుల సంరక్షణపై ప్రజలకు అవగాహన





**వరంగల్, 10ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న 99 డేస్ ప్రజా పాలన ప్రగతి నివేదిక -- 2026 కార్యక్రమంలో భాగంగా వరంగల్‌లోని వడ్డేపల్లి చెరువులో శుభ్రతా, అందీకరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ జనరల్, తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ ఫోర్స్ (టి.జి.ఎస్.పి.ఎఫ్) ఆదేశాలు, అదనపు కమాండెంట్, కేటీపీఎస్ పాల్వంచ మార్గదర్శకాల మేరకు టి.జి.ఎస్.పి.ఎఫ్ వరంగల్ యూనిట్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జిడబ్ల్యూఎంసి) సిబ్బందితో సమన్వయం చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో మొత్తం 36 మంది సిబ్బంది పాల్గొన్నారు. వీరిలో ఒక ఇన్స్పెక్టర్, ఒక సబ్-ఇన్స్పెక్టర్, ఒక అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్, ఎనిమిది హెడ్ కానిస్టేబుల్స్, 25 కానిస్టేబుల్స్ ఉన్నారు. టి.జి.ఎస్.పి.ఎఫ్ ఇన్స్పెక్టర్ జె. భీమ, సబ్-ఇన్స్పెక్టర్ డి. తిరుపతి రెడ్డి, అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ పి. ఆదినారాయణతో పాటు హెడ్ కానిస్టేబుల్స్ మధు, చంద్ర మౌళి, నాగేశ్వరరావు, ప్రభాకర్, ప్రవీణ్ మరియు కానిస్టేబుల్స్ యేలాస్వామి, రవికిరణ్, సందీప్, ఫారూఖ్, గణేష్, రాజు, అరుణ్, బాలాజీ, అరవింద్, తిరుపతి, కుమారస్వామి, తిరుపతి రావు, వంశీ భార్గవ తదితరులు పాల్గొన్నారు. జిడబ్ల్యుఎంసి సిబ్బంది కూడా చురుకుగా సహకరించారు. కార్యక్రమం సందర్భంగా చెరువు పరిసరాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను తొలగిస్తూ విస్తృత స్థాయిలో శుభ్రపరిచే పనులు చేపట్టారు. చెరువు పరిసరాలను అందంగా మార్చేందుకు మొక్కల నాటకం, పర్యావరణ పరిరక్షణ చర్యలు కూడా చేపట్టారు. అదనంగా, స్థానిక ప్రజలకు జల వనరుల సంరక్షణ, చెరువుల పరిరక్షణ అవసరంపై అవగాహన కల్పించారు. ప్రజల సహకారం లేకుండా పర్యావరణ పరిరక్షణ సాధ్యం కాదని అధికారులు పేర్కొన్నారు. చెరువులు, సరస్సులను కాపాడడం ద్వారా భూగర్భ జలాలు నిల్వవుండటమే కాకుండా, భవిష్యత్ తరాలకు నీటి భద్రతను కల్పించవచ్చని సూచించారు. టిజీ ఎస్.పి.ఎఫ్, జి డబ్ల్యూఎంసి సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురికి జైలు శిక్ష - పలువురికి జరిమానా




**కాజిపేట, 10 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాలు, అదనపు డీసీపీ (ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్) రాయల ప్రభాకర్ రావు సూచనలు, ఏసీపీ ట్రాఫిక్ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ నెల 10న నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురు వ్యక్తులను పట్టుకున్నారు. వారిలో అధిక మోతాదులో మద్యం సేవించిన నలుగురిని గౌరవ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రాజశేఖర్ రెడ్డి ఎదుట హాజరు పరచగా, వారికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు. అనంతరం వారిని హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు. జైలు శిక్ష పొందిన వారిలో గుర్తురి ప్రభాకర్, వంకూడోతు రమేష్, బానోత్ నవీన్ నాయక్, గోగిళ్ల వెంకటేశ్వర్లు ఉన్నారు. అదే రోజు మొత్తం 13 కేసులను మేజిస్ట్రేట్ విచారించి పరిష్కరించారు. ఇందులో 9 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు రూ.13,500 జరిమానా విధించగా, మైనర్లు వాహనాలు నడిపిన 7 కేసుల్లో వారిని ఒక రోజు పాటు అబ్జర్వేషన్ హోంకు పంపించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఇకపై మరింత కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# మాచర్ల ప్రభుత్వ ఉద్యోగినిపై రేప్ కేసులో ఊహించని ట్విస్ట్!

**పల్నాడు, జై భీమ్ న్యూస్**

పల్నాడు జిల్లా మాచర్లలో ప్రభుత్వ ఉద్యోగినిపై జరిగిన అత్యాచారం కేసులో ఊహించని మలుపు చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తి తనపై దాడి చేశాడని బాధితురాలు తొలుత ఫిర్యాదు చేయగా, పోలీసుల దర్యాప్తులో అసలు నిజం బయటపడింది. నిందితుడు ఆమెకు స్నాప్‌చాట్ ద్వారా పరిచయమైన ప్రియుడేనని తేలింది. వివరాల్లోకి వెళితే.. మాచర్లలోని ఓ ప్రభుత్వ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్న మహిళ, ఈ నెల 2న తనపై అత్యాచారం జరిగిందని పోలీసులను ఆశ్రయించింది. నీళ్లు తాగే నెపంతో ఇంట్లోకి వచ్చిన ఓ గుర్తుతెలియని వ్యక్తి ఈ దారుణానికి పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసిన పోలీసులు, సాంకేతిక పరిజ్ఞానం సాయంతో దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీ, బాధితురాలి ఫోన్ చాటింగ్ వివరాలను పరిశీలించగా, అసలు విషయం వెలుగులోకి వచ్చింది. గతంలో ఇద్దరితో వివాహమై విడాకులు తీసుకున్న బాధితురాలు ఒంటరిగా ఉంటోంది. ఈ క్రమంలో ఆమెకు రాజుపాలెం మండలానికి చెందిన నామాల శ్రీనివాస్‌తో స్నాప్‌చాట్ ద్వారా పరిచయం ఏర్పడింది. ఘటన జరిగిన రోజు బాధితురాలే గూగుల్ మ్యాప్స్ లొకేషన్ పంపి శ్రీనివాస్‌ను ఇంటికి పిలిచింది. ఇంటికి వచ్చిన శ్రీనివాస్ ఆమెపై బలవంతానికి ప్రయత్నించగా, ఆమె ప్రతిఘటించింది. దీంతో ఆగ్రహానికి లోనైన నిందితుడు ఆమెను వివస్త్రను చేసి కాళ్లు, చేతులు కట్టేసి అత్యచారం చేసి పారిపోయాడు. పరిచయస్తుడే ఈ దారుణానికి పాల్పడ్డాడనే విషయాన్ని దాచిపెట్టి, పోలీసులను తప్పుదోవ పట్టించిందని ఎస్పీ కృష్ణారావు తెలిపారు. సాంకేతిక ఆధారాలతో నిందితుడు శ్రీనివాస్‌ను గుర్తించిన పోలీసులు, ఈ నెల 8న మాచర్ల రైల్వే స్టేషన్ వద్ద అతడిని అరెస్ట్ చేశారు. గురువారం కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతడికి 14 రోజుల రిమాండ్ విధించింది.

# నక్కలగుట్టలో దొంగతనం కేసు ఛేదించిన సుబేదారి పోలీసులు

### మహిళ అరెస్ట్ - 6 తులాల బంగారు నగలు స్వాధీనం




**సుబేదారి, ఏప్రిల్ 10 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

హనుమకొండ సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించి, నిందితురాలిని అరెస్ట్ చేశారు. ఆమె వద్ద నుంచి సుమారు 6 తులాల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, క్రైమ్ నం. 629/2024, యూ/ఎస్ 331(4), 305 బిఎన్ఎస్ కేసుకు సంబంధించి సుబేదారి సీఐ ఎం. రంజిత్ కుమార్ తన సిబ్బందితో కలిసి నక్కలగుట్ట జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక మహిళ అనుమానాస్పదంగా ప్రవర్తిస్తూ కనిపించింది. వెంటనే ఆమెను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. విచారణలో ఆమె పేరు పెరుగు సుమశ్రీ (33), భర్త సతీష్, నివాసం శ్రీనివాస్ నగర్, బాలసముద్రం అని వెల్లడించింది. అక్టోబర్ 2024లో తన స్నేహితురాలు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో ఆ అవకాశాన్ని వినియోగించుకుని ఇంట్లోకి చొరబడి బీరువా తాళం పగులగొట్టి నగదు, బంగారం దొంగతనం చేసినట్లు ఒప్పుకుంది. నిందితురాలి వద్ద నుంచి నెక్లెస్, చెవి కమ్మలు, బంగారు బిళ్ళ, ఉంగరం, గొలుసు వంటి సుమారు 6 తులాల బంగారు నగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమెను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన సీఐ ఎం. రంజిత్ కుమార్, ఎస్ఐలు కృష్ణవేణి, సోనీ, మహేందర్ రెడ్డిలను సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, హనుమకొండ ఏసీపీ పి. నర్సింహారావు అభినందించారు.

# చిన్నారి ప్రాణం కోసం బాలకృష్ణ విజ్ఞప్తి... రూ.16 కోట్లు అవసరం!

**హిందూపురం, జై భీమ్ న్యూస్**

అరుదైన వ్యాధితో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ చిన్నారిని ఆదుకోవాలని హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (టైప్ 2) వ్యాధితో బాధపడుతున్న బాలుడి చికిత్సకు రూ.16 కోట్లు అవసరమని, దాతలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సాయం చేయాలని కోరారు. వివరాల్లోకి వెళితే.. హిందూపురం నియోజక వర్గంలోని లేపాక్షి గ్రామానికి చెందిన నటరాజ్ దంపతుల కుమారుడు కేయాన్స్ అడ్విక్ (2.5 సంవత్సరాలు) గత 21 నెలలుగా ఈ ప్రాణాంతక వ్యాధితో పోరాడు తున్నాడు. బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రి వైద్యులు ఈ వ్యాధిని నిర్ధారించారు. ఇటీవల హిందూపురం పర్యటనలో ఉన్న బాలకృష్ణను కలిసిన చిన్నారి కుటుంబ సభ్యులు, తమ బిడ్డ పరిస్థితిని వివరించి సహాయం కోసం అభ్యర్థించారు. కేయాన్స్ ప్రాణాలు నిలబెట్టాలంటే ాూఎశూ-101 (ఒనసెమ్నోజీన్ అబెపార్వోవెక్) అనే జీవరక్షక ఇంజెక్షన్‌ను ఒక్కసారి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ మందు మన దేశంలో తయారు కాకపోవడంతో దీని ధర ఏకంగా రూ.16 కోట్లుగా ఉంది. ఇంత భారీ మొత్తాన్ని భరించే స్తోమత ఆ కుటుంబానికి లేదు. ఈ విషయంపై స్పందించిన బాలకృష్ణ, తన వంతుగా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తానని, ప్రభుత్వపరంగా కూడా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. "ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తమ వంతు సాయం చేసి ఆ చిన్నారి భవితకు బాటలు వేయాలి" అని ఆయన కోరారు. విరాళాలు అందించేందుకు వీలుగా ఆయన ఆ కుటుంబం బ్యాంకు ఖాతా వివరాలను (అకౌంట్: 8265662545, పేరు: ాూ ా నటరాజ్, ×ఖీూజ: ×ఱ×దీ000జీ028, బ్రాంచ్: జేపీ నగర్) కూడా పంచుకున్నారు.

# అమరావతిలో క్వాంటం నవశకం..

### ఏప్రిల్ 14న దేశంలోనే తొలి టెస్ట్ ఫెసిలిటీని ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ, జై భీమ్ న్యూస్**



ప్రపంచ సాంకేతిక పటంలో ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా రాజధాని అమరావతికి కీలక స్థానం కల్పించే దిశగా మరో చరిత్రాత్మక అడుగు పడుతోంది. నవతరం టెక్నాలజీ అయిన క్వాంటం కంప్యూటింగ్ రంగంలో దేశంలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన స్వదేశీ క్వాంటం టెస్టింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఏప్రిల్ 14న ప్రారంభించనున్నారు. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. ఈ ఫెసిలిటీ అందుబాటులోకి రావడంతో, దేశంలో క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ కేంద్రాన్ని కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవనుంది. గన్నవరంలోని మేధ టవర్స్‌లో 'అమరావతి 1ా' పేరుతో, రాజధాని పరిధిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 'అమరావతి 1బ' పేరుతో రెండు అత్యాధునిక క్వాంటం టెస్ట్ బెడ్స్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. ముఖ్యంగా ఎస్ఆర్ఎం వర్సిటీలో ఏర్పాటు చేసిన ఫెసిలిటీని విద్యార్థులు, పరిశోధకుల కోసం 'ఓపెన్ యాక్సెస్' ప్రాతిపదికన అందుబాటులో ఉంచనున్నారు. దీని ద్వారా వారు క్వాంటం కంప్యూటింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించి, పరిశోధనలు చేసేందుకు వీలు కలుగుతుంది. మూడు దశాబ్దాల క్రితం ఐటీ విప్లవంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన చంద్రబాబు, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీతో ఏపీ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నారు. కేవలం సాఫ్ట్‌వేర్ అల్గారిథమ్స్‌కే పరిమితం కాకుండా క్వాంటం కంప్యూటర్ల హార్డ్‌వేర్ తయారీలోనూ స్వయం సమృద్ధి సాధించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం. ఈ ఆశయ సాధనలో భాగంగానే అమరావతిలో ఈ టెస్టింగ్ ఫెసిలిటీలను ఏర్పాటు చేశారు. మైనస్ 273 డిగ్రీల సెల్సియస్ అత్యంత శీతల ఉష్ణోగ్రత వద్ద పనిచేసే ఈ కేంద్రాల్లో, క్వాంటం కంప్యూటర్లకు అవసరమైన పరికరాలను పరీక్షించి, సర్టిఫికేషన్ ఇస్తారు. ఇటీవలే 30కి పైగా క్వాంటం హార్డ్‌వేర్ తయారీ సంస్థలతో సీఎం సమావేశమై, అమరావతిని దేశ క్వాంటం హార్డ్‌వేర్ నెట్‌వర్క్‌కు యాంకర్ నోడ్‌గా తీర్చిదిద్దాలని నిర్దేశించారు. క్రయోజెనిక్స్, ప్రెసిషన్ ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో స్వదేశీ ఉపకరణాల తయారీకి ఈ కేంద్రం ఊతమివ్వనుంది. అమరావతిని ప్రపంచంలోని మొదటి 5 క్వాంటం హబ్‌లలో ఒకటిగా నిలపాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉద్దండరాయునిపాలెంలో 50 ఎకరాల్లో 'అమరావతి క్వాంటం వ్యాలీ (ాూఎ)'ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఇందులో భాగంగా అంతర్జాతీయ టెక్ దిగ్గజం ఐబీఎం భాగస్వామ్యంతో 133 క్యూబిట్ సామర్థ్యమున్న శక్తివంతమైన క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానుంది. టీసీఎస్, ఎల్ అండ్ టీ, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ వంటి సంస్థలు ఈ ప్రాజెక్టులో పాలుపంచుకుంటున్నాయి. నూతన ఔషధాల ఆవిష్కరణ, వాతావరణ అంచనాలు, సెమీ కండక్టర్ల డిజైన్, రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో కీలక పరిశోధనలకు ఈ కేంద్రం వేదిక కానుంది. ఇప్పటికే 80కి పైగా అంతర్జాతీయ సంస్థలు, వర్సిటీలు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. క్వాంటం నైపుణ్యాల కల్పనలో భాగంగా ఐదేళ్లలో 45 లక్షల మంది నిపుణులను తయారు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది.

జై భీమ్ POWER OF PEOPLE

# సంపూర్ణ ఆరోగ్యం యోగతోనే సాధ్యం: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి





**హన్మకొండ, 10 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

సంపూర్ణ ఆరోగ్యం యోగ సాధన ద్వారానే సాధ్యమని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణలో భాగంగా హనుమకొండ జిల్లాలో వైద్య ఆరోగ్య, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత యోగ శిబిరం మరియు యోగ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా యోగాసనాలు చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగా మన భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని, మన దేశంలో పుట్టిన ఈ విధానం నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచ దేశాలు జరుపుకోవడం మన సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. విదేశీ నగరాల్లో కూడా యోగా తరగతులు నిర్వహించడం యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తుందని తెలిపారు. యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవనశైలి సంబంధిత వ్యాధులను నివారించవచ్చని చెప్పారు. ముఖ్యంగా 30 సంవత్సరాలు దాటిన మహిళలు తప్పనిసరిగా యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని, మందులపై ఆధారపడే అవసరం తగ్గుతుందని వివరించారు. హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హానీమన్ జయంతి మరియు ఆయుష్ దినోత్సవం సందర్భంగా వడ్డేపల్లి పార్క్‌లో ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌లో ఉచిత హోమియో, ఆయుర్వేద వైద్య సేవలు అందించారు. కార్పొరేటర్ దాస్యం అభినయ భాస్కర్ శిబిరాన్ని ప్రారంభించగా, డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య ఆయుష్ వైద్య సేవల విశిష్టతను వివరించారు. అనంతరం వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో మొత్తం 453 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అభినవ్ భాస్కర్, ఆయుష్ జిల్లా ఇన్‌చార్జ్ డాక్టర్ ఎస్. మహేంద్ర కుమార్, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భాను కుమార్, డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, వైద్యులు డాక్టర్ జగదీశ్వర్ ప్రసాద్, డాక్టర్ రజిత, డాక్టర్ శోభ, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ మాలిక, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, ఫార్మసిస్ట్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా, జీడబ్ల్యూఎంసి ముఖ్య వైద్యాధికారి డాక్టర్ సి.హెచ్. రాజారెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

**12 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**రూ.1.06 లక్షలు, 12 మొబైల్ ఫోన్లు స్వాధీనం**






**కేయూసి, 10 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండలో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. గోపాల్ పూర్ వెంకటేశ్వర కాలనీలోని ఓ ఇంటిపై దాడి చేసి 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, గట్ల రాజేష్ (34) తన నివాసంలో "క్రిక్666.లైవ్" వెబ్‌సైట్ ద్వారా కొంతకాలంగా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు కేయూసి పోలీసులు, టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా 9 ఏప్రిల్ 2026న దాడి నిర్వహించారు. దాడి సమయంలో పలువురు వ్యక్తులు మొబైల్ ఫోన్ల ద్వారా డబ్బులు పెట్టి బెట్టింగ్ ఆడుతూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ ఘటనలో గర్నెపల్లి అరవింద్ కుమార్, చిట్ల రాజేష్, దేవర వినయ్ కుమార్, జెట్టబోయిన కుమార్, ముప్పారపు రాజేంద్ర ప్రసాద్, వంగ శివ కుమార్, గంగుల అనిల్, భాషబోయిన శ్రీకాంత్, ఈర్ల విగ్నేష్, బురు మధుకర్, పులిగిళ్ళ రవీందర్ బాబు తదితరులు ఉన్నారు. పోలీసులు నిందితుల వద్ద నుంచి రూ.1,06,000 నగదు మరియు 12 స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ కేసును ఛేదించిన టాస్క్ ఫోర్స్, హనుమకొండ పోలీస్ సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# అంబేద్కర్ ఆశయాలతో మడిపల్లి ముందుకు యువతకు క్రీడా కిట్ పంపిణీ

**హన్మకొండ జిల్లా/హసన్‌పర్తి, 10 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్):**

సామాజిక న్యాయం, సమానత్వం, విద్యా ప్రాధాన్యతను ప్రతిపాదించిన మహానుభావుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మడిపల్లి గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామంలో అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ముఖ్యంగా యువతలో చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ దంపతులు కీ.శే. కాందారి విజయ జ్యోతి--కొమురయ్య, కీ.శే. కాందారి ప్రవీణ్ చందర్‌ల జ్ఞాపకార్థంగా గ్రామ అంబేద్కర్ యూత్ సభ్యులకు బాల్ బ్యాడ్మింటన్ కిట్‌ను అందజేశారు. ఈ కిట్‌ను విజయ కొమురయ్యల కుమారులు కాందారి విద్యాసాగర్, కాందారి కిరణ్ కుమార్, అనిల్ కాందారి చేతుల మీదుగా కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు, అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత ముందుండాలని, సమాజంలో సమానత్వం, విద్యా అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని, గ్రామీణ యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. యువత క్రీడలు, విద్య రెండింటిలోనూ రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి జనార్దన్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గం భారతదేశానికి దిక్సూచి వంటిదని పేర్కొన్నారు. ఆయన కలలు కనిన సమాన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. విద్య, హక్కులపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా మాత్రమే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. మాజీ ఎంపిటీసీ గడ్డం బాల కిషన్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో యువతను ప్రోత్సహించే ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని అభిప్రాయపడ్డారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. హరిజన మత్స పారిశ్రామిక శాఖ అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను సాధించాలంటే సంఘటిత శక్తి ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం యువత ముందుండి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బూర శంకర్, రాజు, మహేందర్, చంద్రశేఖర్, వినయ్, శ్రీరాములు, రాంప్రసాద్, ఉదయ్ తదితరులు, గ్రామ పెద్దలు, యువకులు, అంబేద్కర్ యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి, అంబేద్కర్ ఆశయాల పట్ల గ్రామ ప్రజల్లో మరింత చైతన్యం కలిగించింది.






## గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ రంజిత్ కుమార్‌కు విద్యాసాగర్ జన్మదిన శుభాకాంక్షలు

**హైద్రాబాద్, 10 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**



మడిపల్లి గ్రామ సర్పంచ్ బుర్ర రంజిత్ కుమార్ జన్మదిన సందర్భంగా ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షులు కాందారి విద్యాసాగర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, యువత, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాందారి విద్యాసాగర్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి దిశగా బుర్ర రంజిత్ కుమార్ తీసుకుంటున్న చర్యలు ఆదర్శప్రాయమని కొనియాడారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సదుపాయం, విద్య మరియు సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆయన చూపుతున్న చురుకుదనం ప్రశంసనీయమన్నారు. అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసుకుంటూ, సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండటం ఆయన ప్రత్యేకతగా పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తూ, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకుడిగా రంజిత్ కుమార్ గుర్తింపు పొందుతున్నారని తెలిపారు. యువతను ప్రోత్సహిస్తూ క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కల్పించడం ద్వారా గ్రామంలో సానుకూల వాతావరణాన్ని నెలకొల్పుతున్నారని అన్నారు. అలాగే, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ప్రజాసేవ చేయాలని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి కొనసాగించాలని విద్యాసాగర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, సంఘ ప్రతినిధులు పాల్గొని సర్పంచ్ బుర్ర రంజిత్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది.

## కడప జిల్లాలో ఇంటర్ విద్యార్థిని గొంతుకోసి చంపిన యువకుడు

**కడప, జై భీమ్ న్యూస్**

కడప జిల్లాలోని ఖాజీపేటలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇంటర్ చదువుతున్న ఓ విద్యార్థినిని ఓ యువకుడు గొంతు కోసి కిరాతకంగా హత్య చేశాడు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన శుక్రవారం జరగగా, స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. వివరాల్లోకి వెళితే... ఖాజీపేటకు చెందిన కీర్తన ఇంటర్మీడియట్ చదువుతోంది. పరీక్షలు పూర్తికావడంతో ఇంటి వద్దే ఉంటోంది. శుక్రవారం ఉదయం ఆమె తల్లిదండ్రులు వ్యాపార పనులపై బయటకు వెళ్లారు. ఇంట్లో కీర్తన ఒంటరిగా ఉన్న సమయంలో వెంకటేశ్ అనే యువకుడు వచ్చి, ఆమె గొంతు కోసి దారుణంగా హత్య చేశాడు. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చిన తల్లిదండ్రులు, తమ కుమార్తె రక్తపు మడుగులో పడి ఉండటాన్ని చూసి షాక్‌కు గురయ్యారు. ఆరు నెలల క్రితం నిందితుడు వెంకటేశ్... కీర్తన సోషల్ మీడియాలో ఫొటోలు పెడుతోందని, కంట్రోల్ లో పెట్టుకోవాలని తమకు ఫిర్యాదు చేశాడని తల్లిదండ్రులు తెలిపారు. అయితే, తమ కుమార్తె వద్ద అసలు ఫోనే లేదని, అప్పటి నుంచి ఆమెపై కక్ష పెంచుకుని ఈ దారుణానికి పాల్పడ్డాడని వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ ఆరోపించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడు వెంకటేశ్‌ను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దారుణ హత్యతో ఖాజీపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## అంగన్‌వాడీ టీచర్‌ను చెట్టుకు కట్టి అవమానించిన ఘటన - సంగారెడ్డిలో అమానుషం



**హైద్రాబాద్, 10 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

సంగారెడ్డి జిల్లా దామరగిద్ద గ్రామంలో అమానుష ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ వసంత కుమారిని గ్రామస్తులు చెట్టుకు కట్టేసి అవమానించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. గ్రామస్తుల వివరాల ప్రకారం, వసంత కుమారి భర్త ప్రభాకర్ "హెచ్‌బీఎం ఫైనాన్స్" పేరుతో గ్రామంలోని పలువురి వద్ద నుంచి డబ్బులు సేకరించి పరారయ్యాడు. ఈ వ్యవహారం బయటపడటంతో గ్రామస్తులు ఆగ్రహానికి గురయ్యారు. ప్రభాకర్ అందుబాటులో లేకపోవడంతో, అతని భార్య అయిన అంగన్‌వాడీ టీచర్ వసంత కుమారిపై కోపం తీర్చుకున్నారు. గ్రామస్తులు ఆమెను తాళ్లతో చెట్టుకు కట్టి అవమానించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మహిళపై ఈ విధంగా దాడి చేయడం, అవమానించడం పట్ల పలువురు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే గ్రామానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలిని రక్షించి, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సంఘటనపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి మోదీకి ఆహ్వానం!

**విజయవాడ, జై భీమ్ న్యూస్**



ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం (అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం) ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారవుతోంది. ఈ మెగా ప్రాజెక్టును జాతికి అంకితం చేయాల్సిందిగా కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రి మోదీకి అధికారికంగా ఆహ్వానం పంపారు. ప్రధాని షెడ్యూల్ లభ్యతను బట్టి జూలై 5 లేదా 8వ తేదీల్లో ఒక రోజును, లేనిపక్షంలో ఆగస్టు 17 లేదా 19 తేదీల్లో మరొక తేదీని ప్రారంభోత్సవానికి కేటాయించాలని ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ విమానాశ్రయ పనులు తుది దశకు చేరుకున్నాయి. సుమారు 98 శాతం పనులు ఇప్పటికే పూర్తవ్వగా, మిగిలిన ఫినిషింగ్ పనులను జూన్ 30వ తేదీ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు యుద్ధ ప్రాతిపదికన పనులు కొనసాగిస్తున్నారు. ఈ అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోవడమే కాకుండా... పర్యాటక, పారిశ్రామిక రంగాలు కొత్త పుంతలు తొక్కుతాయని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్‌పోర్ట్‌గా కేంద్రం నోటిఫై చేయగా, అంతర్జాతీయ విమానాల రాకపోకలకు అవసరమైన ఇమ్మిగ్రేషన్ హోదాను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

# పంత్ భాయ్ చెప్పాడు.. నేను కొట్టాను: లక్నో హీరో ముకుల్ చౌదరి



భారత క్రికెట్‌లో ప్రతిభకు కొదవ లేదు. కానీ సరైన అవకాశం, మార్గదర్శకత్వం లభించినప్పుడే యువ ఆటగాళ్లు సంచలనాలు సృష్టిస్తారు. లక్నో సూపర్‌జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) యువ బ్యాటర్ ముకుల్ చౌదరి విషయంలో ఇదే జరిగింది. గురువారం ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో జరిగిన మ్యాచ్‌లో 22 ఏళ్ల ముకుల్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో తన జట్టుకు ఒంటిచేత్తో విజయాన్ని అందించాడు. 182 పరుగుల లక్ష్య ఛేదనలో లక్నో కష్టాల్లో ఉన్నప్పుడు క్రీజులోకి వచ్చిన ముకుల్, కేకేఆర్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. అవేశ్ ఖాన్‌తో కలిసి 54 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఇందులో విశేషమేమిటంటే, అవేశ్ ఖాన్ కేవలం ఒక పరుగు మాత్రమే చేయగా, మిగిలిన 52 పరుగులు ముకుల్ బాదడం విశేషం. చివరి బంతికి బౌండరీ కొట్టి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.మ్యాచ్ అనంతరం ముకుల్ మాట్లాడుతూ తన ప్రదర్శన వెనుక కెప్టెన్ రిషబ్ పంత్ ఇచ్చిన సలహా ఉందని వెల్లడించాడు. "గతంలో మ్యాచ్‌లను ముగించడానికి చాలా తొందరపడేవాడిని. కానీ ఇప్పుడు ప్రశాంతంగా ఉండటంపై దృష్టి పెట్టాను. ఆటను చివరి వరకు తీసుకెళ్తే గెలిపించగలనని నమ్ముతున్నా" అని తెలిపాడు. "గత మ్యాచ్‌లో సరిగా టైమింగ్ చేయలేకపోయాను. దాంతో రిషబ్ భాయ్‌తో మాట్లాడాను. 'నువ్వు అతిగా ఆలోచిస్తున్నావు. నీ పనిపై దృష్టి పెట్టు. బంతిని చూసి ఆడు. నీపై నాకు నమ్మకం ఉంది. నీపై నీకు కూడా నమ్మకం ఉండాలి' అని చెప్పాడు. ఆ మాటలు నాలో ఆత్మవిశ్వాసం నింపాయి" అని ముకుల్ వివరించాడు. పంత్ ఇచ్చిన భరోసాతోనే ఎలాంటి ఒత్తిడి లేకుండా తన సహజమైన ఆట ఆడి జట్టును గెలిపించగలిగానని ముకుల్ పేర్కొన్నాడు.

# తగ్గిన వర్షం... ఎట్టకేలకు ప్రారంభమైన రాజస్థాన్ రాయల్స్, ఆర్సీబీ మ్యాచ్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) మధ్య మ్యాచ్ ఎట్టకేలకు ప్రారంభమైంది. శుక్రవారం గువహటిలోని బరస్పరా క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. వర్షం కారణంగా ఈ మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమైంది. టాస్ గెలిచిన అనంతరం రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ మాట్లాడాడు. "మేము ముందుగా బౌలింగ్ చేయబోతున్నాం. ఈ పిచ్ పొడిగా ఉంటుందని భావించాం, కానీ వర్షం పడటంతో కొంత తేమ ఉండే అవకాశం ఉంది. ఈ తేమను సద్వినియోగం చేసుకోవాలనుకుంటున్నాం" అని తెలిపాడు. టోర్నీకి ముందు వేసుకున్న ప్రణాళికల ప్రకారం తమ జట్టు వ్యూహాత్మకంగా ఆడుతోందని, ఓపెనర్లు మంచి ఫామ్‌లో ఉన్నంత వరకు తనకు వ్యక్తిగతంగా తక్కువ పని ఉన్నా సంతోషమేనని పరాగ్ వ్యాఖ్యానించాడు. ఈ మ్యాచ్ కోసం తుషార్ దేశ్‌పాండే స్థానంలో బ్రిజేష్ శర్మను జట్టులోకి తీసుకున్నట్లు చెప్పాడు.మరోవైపు ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటీదార్ మాట్లాడుతూ, అభిమానుల మద్దతు తమకు ఇది హోమ్ గ్రౌండ్ అనే భావన కలిగిస్తోందని అన్నాడు. "ఇది మాకు తొలి ఎవే గేమ్. మద్దతు ఇస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మీరంతా ఇది మా సొంత మైదానం అనే ఫీలింగ్ కలిగిస్తున్నారు" అని పేర్కొన్నాడు. జాకబ్ డఫీ స్థానంలో అనుభవజ్ఞుడైన జోష్ హేజిల్‌వుడ్‌ను జట్టులోకి తీసుకున్నట్లు ధృవీకరించాడు. "డఫీ గత రెండు మ్యాచ్‌లలో అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కానీ, జోష్ అనుభవజ్ఞుడైన ఆటగాడు. అతని రాక జట్టుకు మరింత బలాన్నిస్తుంది" అని పాటిదార్ వివరించాడు.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్, దేవదత్ పడిక్కల్, రజత్ పాటిదార్ (కెప్టెన్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్య, భువనేశ్వర్ కుమార్, అభినందన్ సింగ్, జోష్ హేజిల్‌వుడ్.ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్: జాకబ్ బెథెల్, రసిఖ్ సలామ్, సుయాష్ శర్మ, వెంకటేశ్ అయ్యర్, కనిష్క్ చౌహాన్.

రాజస్థాన్ రాయల్స్: యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రియాన్ పరాగ్ (కెప్టెన్), షిమ్రాన్ హెట్‌మైర్, డోనోవన్ ఫెరీరా, రవీంద్ర జడేజా, జోఫ్రా ఆర్చర్, నాంద్రే బర్గర్, సందీప్ శర్మ, రవి బిష్ణోయ్, బ్రిజేష్ శర్మ.

ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్: శుభమ్ దూబే, లువాన్-డ్రే ప్రిటోరియస్, తుషార్ దేశ్‌పాండే, రవి సింగ్, వైభవ్ సూర్యవంశీ.



# నీవు నా కొడుకు కెరీర్ ముగించేశావు: క్రిస్ బ్రాడ్ ఆవేదన.. యువీ రియాక్షన్!



2007 టీ20 ప్రపంచకప్‌లో యువరాజ్ సింగ్ ఒకే ఓవర్లో ఆరు సిక్సర్ల విధ్వంసం క్రికెట్ చరిత్రలో ఒక అద్భుతం. అయితే ఆ ఘటన తర్వాత మైదానం వెలుపల జరిగిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను యువీ ఇటీవల 'ది ఓవర్ లాప్' షోలో పంచుకున్నాడు. ఆ సిక్సర్ల వర్షం స్టువర్ట్ బ్రాడ్ కెరీర్‌పై ఎలాంటి ప్రభావం చూపిందో, అతని తండ్రి క్రిస్ బ్రాడ్ ఎలా స్పందించారో యువీ వివరించాడు.ఆ మ్యాచ్‌కు రిఫరీగా ఉన్న స్టువర్ట్ బ్రాడ్ తండ్రి క్రిస్ బ్రాడ్ మ్యాచ్ ముగిశాక యువరాజ్ వద్దకు వచ్చి, "నువ్వు దాదాపు నా కొడుకు కెరీర్‌ను ముగించేశావు" అని అన్నారట. ఒక తండ్రిగా తన కొడుకు పడుతున్న బాధను ఆయన అలా వ్యక్తం చేశారు. దానికి యువీ స్పందిస్తూ.. "సర్, గతంలో నా బౌలింగ్‌లో కూడా ఐదు సిక్సర్లు పడ్డాయి, ఆ బాధ నాకు తెలుసు" అని ఆయనను ఓదార్చే ప్రయత్నం చేశాడు.ఆ తర్వాత క్రిస్ బ్రాడ్ కోరిక మేరకు ఒక జెర్సీపై యువీ సంతకం చేస్తూ.. "నువ్వు భవిష్యత్తులో ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్‌గా ఎదుగుతావని ఆశిస్తున్నాను" అని రాసిచ్చాడు. అయితే, ఆ జెర్సీని స్టువర్ట్ బ్రాడ్ కోపంతో డస్ట్‌బిన్‌లో పడేశాడని యువీకి ఇటీవల తెలిసింది. "అంతటి అవమానం జరిగినప్పుడు ఆ కోపం రావడం సహజమే, అది తప్పు కాదు" అని యువీ చాలా పరిణతితో స్పందించాడు. ఆ ఎదురుదెబ్బతో కుంగిపోకుండా బ్రాడ్ 600 పైగా టెస్ట్ వికెట్లు తీసి లెజెండరీ బౌలర్‌గా ఎదగడం గొప్ప విషయమని యువీ కొనియాడాడు.

# పటీదార్ దూకుడు... రాణించిన కోహ్లీ, అయ్యర్, షెపర్డ్... ఆర్సీబీ భారీ స్కోరు

ఐపీఎల్ 2026లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు భారీ స్కోరు సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ, కెప్టెన్ రజత్ పటీదార్ (63) అద్భుత హాఫ్ సెంచరీకి తోడు చివర్లో బ్యాటర్లు మెరవడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. దీంతో రాజస్థాన్ రాయల్స్ ముందు 202 పరుగుల కఠిన లక్ష్యాన్ని ఉంచింది.టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న రాజస్థాన్ రాయల్స్‌కు అదిరిపోయే ఆరంభం లభించింది. స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ వేసిన ఇన్నింగ్స్ తొలి బంతికే ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ (0) డకౌట్‌గా వెనుదిరిగాడు. ఆరంభంలోనే వికెట్ కోల్పోయినా, విరాట్ కోహ్లీ (32) ఎదురుదాడికి దిగాడు. కేవలం 16 బంతుల్లో 7 ఫోర్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతనికి దేవదత్ పడిక్కల్ (14) జత కలవడంతో పవర్‌ప్లే ముగిసేసరికి ఆర్సీబీ 61 పరుగులు చేసింది.అయితే, పవర్‌ప్లే తర్వాత రాజస్థాన్ బౌలర్లు పుంజుకున్నారు. స్పిన్నర్ రవి బిష్ణోయ్ ఒకే ఓవర్లో దూకుడుగా ఆడుతున్న కోహ్లీతో పాటు కృనాల్ పాండ్యా (1)ను ఔట్ చేసి ఆర్సీబీని దెబ్బతీశాడు. ఆ తర్వాత జితేశ్ శర్మ (5), టిమ్ డేవిడ్ (13) కూడా త్వరగా పెవిలియన్ చేరడంతో బెంగళూరు 94 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.ఈ క్లిష్ట పరిస్థితుల్లో కెప్టెన్ రజత్ పటీదార్ బాధ్యతాయుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, మరోవైపు సంయమనంతో ఆడుతూనే వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదాడు. 40 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించడంలో కీలక పాత్ర పోషించాడు. చివర్లో వెంకటేశ్ అయ్యర్ (15 బంతుల్లో 29 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో ఆర్సీబీ స్కోరు 200 పరుగుల మార్కును దాటింది. రొమారియో షెపర్డ్ 11 బంతుల్లో 22 పరుగులు చేశాడు. రాజస్థాన్ బౌలర్లలో రవి బిష్ణోయ్, జోఫ్రా ఆర్చర్, బ్రిజేష్ శర్మ తలో రెండు వికెట్లు పడగొట్టారు.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem




# అభిమాని ప్రేమకు చలించిపోయిన సింగర్ మంగ్లీ..

ప్రముఖ గాయని మంగ్లీ తన అభిమాని పట్ల చూపిన ఆదరణ సోషల్ మీడియాలో అందరి మనసులను గెలుచుకుంటోంది. తన మీద అభిమానంతో ఓ ఆటో డ్రైవర్ తన ఆటోకు 'మంగ్లీ ఎక్స్‌ప్రెస్' అని పేరు పెట్టుకోవడం చూసి ఆమె చలించిపోయారు. స్వయంగా నడిరోడ్డుపై కారు ఆపి మరీ అతడిని కలిసి, సెల్ఫీ దిగి సర్‌ప్రైజ్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ప్రయాణిస్తుండగా, ఒక ఆటో వెనుక 'మంగ్లీ ఎక్స్‌ప్రెస్' అని రాసి ఉండటాన్ని మంగ్లీ గమనించారు. వెంటనే తన కారును ఆపి, ఆ ఆటో డ్రైవర్‌ను ఆప్యాయంగా పలకరించారు. ఆయనతో కలిసి సెల్ఫీ దిగి, ఆ వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. "ఈరోజు నా మనసు కదిలిపోయింది. ఒక అద్భుతమైన అభిమాని తన ఆటో మీద నా పేరును 'మంగ్లీ ఎక్స్‌ప్రెస్' అని రాసుకున్నారు. అదొక చిన్న విషయమే అయినా, దాని విలువ మాత్రం నాకు ఎంతో ఎక్కువ. ఆయనకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. 'ఆటోవాలా అన్న' చూపిన ఈ ప్రేమే నాకు ప్రతి అడుగులోనూ ప్రేరణ" అని మంగ్లీ పేర్కొన్నారు. ఆమె సింప్లిసిటీని, అభిమానుల పట్ల చూపిస్తున్న గౌరవాన్ని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

# వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు'

### ఫస్ట్ సింగిల్ ప్రోమో వచ్చేసింది!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కిస్తున్న కొత్త చిత్రం 'కొరియన్ కనకరాజు'. హారర్-కామెడీ జానర్‌లో వస్తున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్లను చిత్ర యూనిట్ ప్రారంభించింది. ఇందులో భాగంగా 'కమ్సాహంనిదా' అనే మొదటి పాట ప్రోమోను తాజాగా విడుదల చేసింది. సిద్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను రేపు రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రోమోను సంగీత దర్శకుడు తమన్, వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ మధ్య సరదా సంభాషణతో ఆసక్తికరంగా కట్ చేశారు. ఇక, ఈ సినిమాలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రముఖ కమెడియన్ సత్య కీలక పాత్రలో కనిపించనున్నారు. భారతీయ యువకుడు కనకరాజుకు, కొరియన్ సంస్కృతికి మధ్య ఉండే సంబంధాన్ని తనదైన కామెడీ శైలిలో మేర్లపాక గాంధీ చూపించబోతున్నారు. ఇప్పటికే మెజారిటీ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, చివరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో చిత్రీకరించనుంది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై వంశీ, ప్రమోద్, విక్రమ్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వస్తున్న ఈ విభిన్నమైన కథతో వరుణ్ తేజ్ తప్పక విజయం సాధిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ సినిమాకు మనోజ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఈ వేసవిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# కొత్త పెళ్లికూతురు రష్మిక పుట్టినరోజు..

### ఖరీదైన బంగ్లాను బహూకరించిన తండ్రి మదన్ మందన్న



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ఈ నెల 5న తన 30వ పుట్టినరోజును జరుపుకుంది. ఫిబ్రవరి 26న ఉదయ్‌పూర్‌లో నటుడు విజయ్ దేవరకొండతో అత్యంత వైభవంగా వివాహం జరిగిన తర్వాత, ఈ జంట రష్మిక సొంత ఊరైన కర్ణాటకలోని విరాజ్‌పేటను సందర్శించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా తన కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి రష్మిక తన బర్త్‌డే వేడుకలను ఎంతో ఘనంగా, మనసుకు నచ్చేలా జరుపుకుంది. ఈ పుట్టినరోజు వేడుకలో రష్మిక తండ్రి మదన్ మందన్న ఆమెకు ఒక అద్భుతమైన సర్‌ప్రైజ్ ఇచ్చారు. విరాజ్‌పేట సమీపంలో 'సెరినిటీ' అని పేరు పెట్టిన ఒక విలాసవంతమైన బంగ్లాను ఆమెకు బహుమతిగా అందించారు. ఇది కేవలం ఒక ఆస్తి మాత్రమే కాకుండా, నిత్యం బిజీగా ఉండే రష్మిక ప్రశాంతంగా గడపడానికి, ప్రకృతి ఒడిలో సేద తీరడానికి ఒక ప్రత్యేక నిలయంగా ఉంటుందని సమాచారం. తన తండ్రి ఇచ్చిన ఈ ఎమోషనల్ గిఫ్ట్ చూసి రష్మిక ఎంతో భావోద్వేగానికి గురయింది. సోషల్ మీడియా వేదికగా రష్మిక ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలను పంచుకుంటూ.. "ఈసారి నా 30వ పుట్టినరోజు చాలా భిన్నంగా, ప్రత్యేకంగా సాగింది" అని రాసుకొచ్చింది. తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, తాను చదువుకున్న స్కూల్‌ను సందర్శించడం, పెళ్లికి రాలేకపోయిన బంధువులతో కలిసి విందులో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని పేర్కొంది. ఉదయ్‌పూర్ వేడుకలో ఒకటైన ఈ జంట, ఇప్పుడు రష్మిక పుట్టినరోజును ఇలా కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవడం అభిమానులను ఎంతగానో అలరిస్తోంది.



# 'ఐరన్ లెగ్' విమర్శలపై కృతి శెట్టి ఆవేదన..

### నయనతార అండగా నిలిచారన్న యంగ్ బ్యూటీ

టాలీవుడ్‌లో వరుస పరాజయాలతో సతమతమవుతున్న యంగ్ హీరోయిన్ కృతి శెట్టి, తనపై వస్తున్న 'ఐరన్ లెగ్' విమర్శలపై తాజాగా స్పందించారు. ఒక సినిమా విజయం కేవలం నటీనటుల చేతుల్లో పూర్తిగా ఉండదని, అలాంటి సమయంలో తనను లక్ష్యంగా చేసుకుని ఈ విధంగా ముద్ర వేయడం తీవ్రంగా బాధిస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సినిమాకు తాను వంద శాతం కష్టపడతానని, పాత్రకు న్యాయం చేసేందుకు ఎక్కడా రాజీ పడనని కృతి స్పష్టం చేశారు. సినిమా ఫలితం అనేది కథ, దర్శకత్వం, సాంకేతిక అంశాలు వంటి అనేక విషయాలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. కేవలం తనను బాధ్యురాలిని చేస్తూ విమర్శించడం సరైంది కాదని, కొన్నిసార్లు అదృష్టం లేకపోవడం వల్లే అవకాశాలు చేజారిపోవడం ఒక నటిగా తనను కృంగదీస్తోందని వాపోయారు. తాను నటిస్తున్న 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' చిత్రంపై వస్తున్న సందేహాలు కూడా తనను కలవరపెడుతున్నాయని అన్నారు. ఈ చిత్రంలో తాను 'ధీమా' అనే వినూత్న పాత్రలో కనిపిస్తానని, సోషల్ మీడియాకు బానిసై, ఫోన్ లేకపోతే ఉండలేని 'నోమోఫోబియా'తో బాధపడే యువతి పాత్రలో నటించడం కొత్త అనుభూతిని ఇచ్చిందని చెప్పారు. 2040 నేపథ్యంలో కథ సాగినా, ప్రస్తుత తరానికి సులభంగా కనెక్ట్ అవుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. కెరీర్‌లో ఎదురవుతున్న ఇబ్బందుల నడుమ సీనియర్ నటి నయనతార తనకు అండగా నిలిచిన విషయాన్ని కృతి గుర్తుచేసుకున్నారు. ఒక సమస్య ఎదురైనప్పుడు నయనతార స్వయంగా ఫోన్ చేసి సలహాలు ఇచ్చారని, ఆమె గైడెన్స్ ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే నెగటివ్ ట్రోల్స్‌ను పట్టించుకోనని, విమర్శకులు తమ ఆలోచనా ధోరణి మార్చుకుని సానుకూలంగా ఉండాలని సూచించారు. ఇక, తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, తనకు పాతకాలపు ప్రేమంటే ఇష్టమని చెప్పారు. ప్రస్తుతం తన పూర్తి ఏకాగ్రత నటనపైనే ఉందని, మరో ఐదు నుంచి పది సంవత్సరాల తర్వాతే డేటింగ్, పెళ్లి గురించి ఆలోచిస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం అనీల్ రావిపూడి దర్శకత్వంలో ఒక సినిమాతో పాటు తమిళం, హిందీ భాషల్లోనూ పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నట్లు కృతి శెట్టి వెల్లడించారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM